# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 97, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం -22 - జూన్ - 2025


## నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే: పుతిన్

సుమీ ప్రాంతంలోకి 10 కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లిన రష్యా సైన్యం



నాటోలో చేరే ఆలోచనను ఉక్రెయిన్ విరమించుకోవాలని సూచన

పరిస్థితి తీవ్రం కాకముందే ఒప్పందం చేసుకోవాలని కీవ్‌కు పిలుపు

## ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం




ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో నీటి విడుదల ప్రధాన అజెండా

ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు నీటి కేటాయింపులపై నిర్ణయం

ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం

## ప్రధాని మోదీకి గిన్నిస్ కానుకగా 'యోగాంధ్ర' కార్యక్రమం: మంత్రి లోకేశ్

- విశాఖలో యోగాంధ్ర అద్భుతంగా జరిగిందని మంత్రి లోకేశ్ ఆనందం



- ప్రజల చైతన్యంతోనే ఈవెంట్ విజయవంతం అయిందన్న లోకేశ్
- అమరావతే పరిపాలనా రాజధాని, అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి
- విశాఖను దక్షిణ భారత ఐటీ హబ్‌గా తీర్చిదిద్ది 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం



## 2 'యోగాంధ్ర'పై జగన్ విమర్శలు... సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ కౌంటర్

యోగాంధ్ర కోసం ప్రజాధనం వృథా చేస్తున్నారన్న జగన్

ఘాటుగా స్పందించిన సీఎం చంద్రబాబు

రుషికొండ ప్యాలెస్‌కు వందల కోట్ల ఖర్చు చేసిన వాళ్లు కూడా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం

# 'యోగాంధ్ర'తో అన్ని వర్గాలను ఏకం చేశారు

### యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి




విశాఖ: విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. "అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం



సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు" అని మోదీ అన్నారు. "ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు" అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు.

విశాఖ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం

"యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం" అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. మిగతా..2లో

## సీసీటీవీ ఫుటేజ్ బహిర్గతపరచాలని డిమాండ్.. స్పందించిన ఎన్నికల సంఘం




మహారాష్ట్ర ఎన్నికల సీసీటీవీ ఫుటేజ్ ఇవ్వాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌పై ఈసీ స్పందన

ఫుటేజ్ బహిర్గతం చట్టవిరుద్ధం, ఓటర్ల గోప్యతకు దెబ్బ అని వ్యాఖ్య

వీడియోలు గుర్తింపునకు వీలు కల్పిస్తాయి, ఒత్తిళ్లకు దారితీయొచ్చని ఆందోళన

ఫుటేజ్ అంతర్గత పర్యవేక్షణకే, కోర్టు అడిగితేనే ఇస్తామని వెల్లడి

## ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు




అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు

## ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం... స్పందించిన సోనియా గాంధీ

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంపై కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యమని సోనియా విమర్శ

భారత నైతిక, వ్యూహాత్మక సంప్రదాయాలకు కేంద్రం వైఖరి దూరంగా ఉందని వెల్లడి

టెల్ అవీవ్ దాడులు చట్టవిరుద్ధం, సార్వభౌమాధికార ఉల్లంఘనగా అభివర్ణన

గాజాలో పరిస్థితులు ఇరాన్‌లో పునరావృతం కాకుండా భారత్ చూడాలని విజ్ఞప్తి



ఢిల్లీ: ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణంపై భారత ప్రభుత్వం అనుసరిస్తున్న మౌన వైఖరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ విమర్శించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మిగతా..2లో



## పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే

సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

సింధూ నదీ జలాల ఒప్పందం పునరుద్ధరణ ఉండదని అమిత్ షా స్పష్టం

పాక్‌కు వెళ్లే నీటిని కెనాల్ ద్వారా రాజస్థాన్‌కు మళ్లిస్తామని వెల్లడి

ఢిల్లీ: సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునఃప్రారంభించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలోని నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని, ఇన్నాళ్లూ అన్యాయంగా నీటిని పొందిందని, ఇకపై ఆ దేశం నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ, "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేము, కానీ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారతదేశానికి ఉంది. మేం అదే చేశాం" అని అన్నారు. మిగతా..2లో

# మరో సంచలన కార్యక్రమానికి శ్రీకారం

**తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..**

**ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకెళ్తోంది రేవంత్ సర్కార్**

**కొత్తగా మొత్తం 4,021 మంది డయాలసిస్ రోగులకు నెలకు రూ.2,016 చొప్పున పెన్షన్లు మంజూరు**




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకెళ్తోంది రేవంత్ సర్కార్. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రవేశ పెట్టింది. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా పథకాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తులకు గుడ్ న్యూస్ చెప్పింది. కిడ్నీ డయాలసిస్ పేషెంట్లు కొత్తగా మరికొంత మంది పెరిగారని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. కొత్తగా మొత్తం 4,021 మంది డయాలసిస్ రోగులకు నెలకు రూ.2,016 చొప్పున పెన్షన్లు మంజూరు చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ నూతన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా పూర్తయింది. మే నెలలో 4,021 మంది డయాలసిస్ రోగులకు పెన్షన్లు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కిడ్నీ రోగులు నిత్యం ఆస్పత్రులకు వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంటుంది. వారం వారం ఆస్పత్రికి వెళ్లాలి. లేదంటే ప్రాణానికే ప్రమాదం. ఈ నేపథ్యంలో కిడ్నీ రోగులకు పెన్షన్ మంజూరు చేయడం



## కేసీఆర్, కేటీఆర్ లను కూడా విచారించాలి

- ఫోన్ ట్యాపింగ్ పై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు
- కేసును సీబీఐకి బదిలీ చేయాలని డిమాండ్
- ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేస్తున్నారని మండిపాటు




## గిరిజన మహిళపై దాడి.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్

- బూర్గంపాడులో గిరిజన మహిళపై దాడిని ఖండించిన కేటీఆర్
- ఇది ముఖ్యమంత్రి పాలన తీరుకు నిదర్శనమని విమర్శ

హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళపై జరిగిన దాడి అత్యంత అమానుషమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దురదృష్టకర సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానానికి, పరిపాలన తీరుకు అద్దం పడుతోందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగితే రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన ఎలా అమలవుతుంది?" మిగతా..2లో

## నా దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం మాదే: పుతిన్

రష్యా: రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడం లేదు. తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ భవిష్యత్తుపై కీలకమైన వ్యాఖ్యలు చేశారు. తన దృష్టిలో ఉక్రెయిన్ మొత్తం రష్యాకు చెందినదేనని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో కీవ్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ, పరిస్థితి మరింత దిగజారకముందే చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ, "రష్యన్లు, ఉక్రెయిన్లు చారిత్రకంగా ఒక్కటే. ఈ లెక్కన చూస్తే ఉక్రెయిన్ మొత్తం మాదే అవుతుంది. అయినప్పటికీ, కీవ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అయితే, క్షేత్రస్థాయి వాస్తవాలను ఉక్రెయిన్ అంగీకరించాలని, మాస్కో భౌగోళిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన నొక్కిచెప్పారు. ప్రస్తుత సైనిక పరిణామాలపై పుతిన్ స్పందిస్తూ, "సరిహద్దు వెంబడి నిరంతర షెల్లింగ్‌తో ఉక్రెయిన్ మాకు ముప్పు కలిగిస్తోంది. అందుకే, ఒక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మా బలగాలు సుమీ ప్రాంతంలోకి సుమారు 10 కిలోమీటర్ల వరకు వెళ్లాయి. ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం మా లక్ష్యం కాదు. కానీ, పరిస్థితి తీవ్రంగా మారితే, దానిని మా అధీనంలోకి తీసుకునే అవకాశాన్ని కొట్టిపారేయలేం" అని హెచ్చరించారు. ఉక్రెయిన్ నాటోలో చేరాలనే ఆశను వదులుకోవాలని పుతిన్ గట్టిగా సూచించారు. "ఈ సైనిక చర్య మీ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. అది మరింత తీవ్రరూపం దాల్చకముందే మాతో చర్చలకు వచ్చి, ఒక ఒప్పందం చేసుకోవాలి. రష్యా సైనికుడు ఎక్కడ అడుగుపెడితే, ఆ ప్రాంతం మాదే అవుతుందన్న నిజాన్ని గుర్తుంచుకోవాలి" అంటూ పుతిన్ ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్ లొంగిపోవాలని తాము కోరుకోవడం లేదని, కానీ వాస్తవాలను అంగీకరించి ముందుకు సాగాలని ఆయన వ్యాఖ్యానించారు.

## కేసీఆర్, కేటీఆర్ లను కూడా విచారించాలి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కుటుంబాల జీవితాలతో ఆడుకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈరోజు కరీంనగర్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధానంగా హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా జరిగిందని, దీని వెనుక ఎవరున్నారో ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసిన బండి సంజయ్, సిట్ దర్యాప్తు కేవలం తూతూమంత్రంగా సాగుతోందని విమర్శించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు అనేక కుటుంబాలను నాశనం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయి, ఇప్పుడు సుప్రీంకోర్టు నుంచి ఊరట పొందితే రాచమర్యాదలు చేస్తున్నారని మండిపడ్డారు. "పెద్దాయన చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్‌రావు వాంగ్మూలం ఇచ్చిన నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులిచ్చి విచారించాలి. సిరిసిల్ల కేంద్రంగా జరిగిన ఫోన్ ట్యాపింగ్‌లో కేటీఆర్‌ను కూడా విచారించాలి" అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కుమ్మక్కై దోషులను కాపాడే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కేసును తక్షణమే సీబీఐకి బదిలీ చేయాలని, ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రానికి నేరుగా సీబీఐ విచారణ జరిపే అధికారం ఉంటే నిందితులను ఎప్పుడో చట్టప్రకారం శిక్షించేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు.

## ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ఒక కీలక పరిణామం చోటు చేసుకోనుంది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఈ నెల 27వ తేదీన ప్రత్యేకంగా సమావేశం కానుంది. త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఖరీఫ్ సీజన్ అవసరాల నిమిత్తం నీటి విడుదలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత సంవత్సరంలో ఇరు రాష్ట్రాల వాటాలు, ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి అవసరాలు పోను సాగునీటికి ఎంత కేటాయించాలనే అంశాలపై అధికారులు కూలంకషంగా చర్చించనున్నారు. ఈ మేరకు కేఆర్ఎంబీ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చింది. రెండు రాష్ట్రాల అధికారులు తమ తమ రాష్ట్రాల అవసరాలు, డిమాండ్లను ఈ సమావేశంలో బోర్డు ముందు ఉంచనున్నారు.

### 'యోగాంధ్ర'పై జగన్ విమర్శలు...
## సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ కౌంటర్

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా, గిన్నిస్ రికార్డు స్థాయిలో చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమంపై వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం ప్రజల డబ్బు వృథా చేస్తున్నారంటూ జగన్ చేసిన ఆరోపణలను చంద్రబాబు తిప్పికొట్టారు. విశాఖలో శనివారం ఆయన ఈ విషయంపై స్పందించారు. "కొన్ని సందర్భాల్లో కొందరి గురించి మాట్లాడటం కూడా అనవసరం. రుషికొండ ప్యాలెస్ నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన వ్యక్తులు ఇప్పుడు ఇలాంటి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది" అని చంద్రబాబు విమర్శించారు రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసేలా, కలుషితం చేసేలా ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. "ఇలాంటి భూతాన్ని (ప్రజలను తప్పుదోవ పట్టించే వారిని ఉద్దేశించి) ఎలా నియంత్రించాలో ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తాం" అని చంద్రబాబు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. "యోగాంధ్ర కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.75 కోట్లు కేటాయించింది. ప్రజల శ్రేయస్సు కోసమే ఈ కార్యక్రమం చేపట్టాం" అని చంద్రబాబు వివరించారు. ప్రజల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో మేలు చేస్తుందని, అలాంటి కార్యక్రమాలపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

### ప్రధాని మోదీకి గిన్నిస్ కానుకగా
## 'యోగాంధ్ర' కార్యక్రమం: మంత్రి లోకేశ్

అమరావతి: ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని, దానికి కృతజ్ఞతగా ఆయనకు ఒక గిన్నిస్ రికార్డును కానుకగా అందించాలనే సదుద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. "మేము ఊహించిన దానికంటే ఎక్కువ మంది ప్రజలు యోగాంధ్ర కార్యక్రమానికి తరలివచ్చారు. ప్రజలలో వెల్లివిరిసిన చైతన్యం కారణంగానే యోగాంధ్ర ఇంతటి ఘన విజయం సాధించింది. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగియడానికి పటిష్టమైన ఏర్పాట్లే కారణమని ఆయన అన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు నాపై మరింత బాధ్యతను పెంచాయి. యోగాంధ్ర కార్యక్రమం కేవలం ఒక ఈవెంట్ కాదు. ఇది యావత్ ఆంధ్రుల విజయం" అని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి మాట్లాడుతూ... "పరిపాలన సౌలభ్యం కోసమే అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేశాం. అయితే, అభివృద్ధిని అన్ని ప్రాంతాలకూ వికేంద్రీకరిస్తాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. "విశాఖపట్నం నగరాన్ని దక్షిణ భారతదేశంలోనే అత్యున్నతమైన ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. దీని ద్వారా విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం," అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

### ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని
## సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు




హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివారం ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 14న 'భూ భారతి' చట్టాన్ని ఆవిష్కరించారని, ఈ చట్టాన్ని దశలవారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మూడు విడతల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో జూన్ 3 నుంచి 20 వరకు మిగిలిన ప్రాంతాల్లో సదస్సులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ఒకరోజు ముందే ఆయా గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఉచితంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి రుసుము తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరించారని వివరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు కూడా అందజేశామన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.



మొదటి పేజీ తరువాయి

## 'యోగాంధ్ర'తో అన్ని వర్గాలను ఏకం చేశారు




యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహిస్తున్నారు: చంద్రబాబు

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "యోగా దినోత్సవం రోజు విశాఖలో రికార్డు సృష్టించబోతున్నాం. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. నిన్న 22 వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు సాధించారు. రోజూ గంట సేపు యోగా చేస్తే ఎంతో మంచి ఫలితాలు ఉంటాయి. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయి. యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహించుకుంటున్నారు. యోగాను అన్ని క్రీడల్లో భాగం చేయాలి. స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం కల్పిస్తాం. యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా ప్రధాని మోదీ మార్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీగా మారుద్దాం. ప్రధాని స్ఫూర్తితో ఏపీలో నెల పాటు యోగాంధ్ర నిర్వహించాం. శరీరం, మనసు, ఆత్మ కలయికే యోగా. దీని వల్ల రోగనిరోధక శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా ప్రజా ఉద్యమంగా మారింది.. జీవనశైలిలో భాగమైంది. రోజూ గంట పాటు యోగా చేయాలని పిలుపునిస్తున్నా. ఆసియా క్రీడలు, కామన్వెల్త్, ఒలింపిక్స్‌లో యోగాను చేర్చాలి. వన్ ఎర్త్-వన్ హెల్త్ సాధనకు అందరం కృషి చేద్దాం. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా మారింది. ఇందులో భాగంగా 1.44 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మంది యోగాలో పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రలో 3 లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యోగాంధ్రలో భాగంగా 1.70 కోట్ల మందికి ధ్రువపత్రాలు జారీ చేశాం" అని చంద్రబాబు తెలిపారు.


## గిరిజన మహిళపై దాడి.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన ఎలా అమలవుతుంది?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళల భద్రత, గిరిజనుల హక్కుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పైనా కేటీఆర్ విమర్శలు సంధించారు. "రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఇస్తున్న హామీ ఇదేనా? ప్రియాంక గాంధీ దేశంలోని మహిళలకు ఇలాంటి గౌరవాన్నే కోరుకుంటున్నారా? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రస్తావించే సమానత్వం అంటే ఇదేనా?" అంటూ ఆయన వరుస ప్రశ్నలు వేశారు. బూర్గంపాడు ఘటన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం...
## స్పందించిన సోనియా గాంధీ


మొదటి పేజీ తరువాయి



ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దౌత్యపరమైన వైఫల్యంగా కనిపిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇది భారత దేశం యొక్క నైతిక, వ్యూహాత్మక సంప్రదాయాలకు విరుద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు. టెహ్రాన్‌పై టెల్ అవీవ్ చేస్తున్న దాడులను సోనియా గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇవి చట్టవిరుద్ధమైన చర్యలని, సార్వభౌమాధికారంపై జరిగిన దాడిగా ఆమె అభివర్ణించారు. ఇజ్రాయెల్ చర్యల వల్ల ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరహా ఘర్షణలు అస్థిరతను మరింత పెంచి, కొత్త వివాదాలకు దారితీస్తాయని ఆమె హెచ్చరించారు. ఇరాన్, అమెరికా దేశాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్న సమయంలో టెల్ అవీవ్, టెహ్రాన్‌లోని అణు కేంద్రాలపై దాడులు చేయడం సమర్థనీయం కాదని సోనియా గాంధీ అన్నారు. గాజాలో ఇజ్రాయెల్ సృష్టిస్తున్న మారణహోమంలో 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గాజా ప్రాంతం కరవు కోరల్లో చిక్కుకుని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గాజాలో జరిగిన విధ్వంసం వంటి పరిస్థితులు ఇరాన్‌లో పునరావృతం కాకుండా చూడాలని, భారత ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. భారతదేశానికి ఇరాన్, ఇజ్రాయెల్‌తో సుదీర్ఘకాలంగా దౌత్య సంబంధాలు ఉన్నాయని సోనియా గాంధీ గుర్తు చేశారు. ఇటీవలి న్యూఢిల్లీ, టెల్ అవీవ్ మధ్య రక్షణ, వాణిజ్యం, నిఘా రంగాల్లో సహకారం పెరిగినప్పటికీ, టెహ్రాన్‌తో భారత్‌కు చారిత్రక, నాగరిక, వ్యూహాత్మక బంధాలు కొనసాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, యుద్ధ వాతావరణాన్ని నివారించడానికి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో ఇరాన్ దౌత్యవేత్త మొహమ్మద్ జావాద్ హొస్సేనీ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇజ్రాయెల్ దురాక్రమణను భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఖండించాలని ఆయన కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ తమ దేశంలోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తోందని హొస్సేనీ ఆరోపించారు.

## పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే

మొదటి పేజీ తరువాయి



మేం అదే చేశాం" అని అన్నారు. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే అంశం ఉందని, అయితే ఒకసారి దాన్ని ఉల్లంఘించిన తర్వాత రక్షించడానికి ఏమీ మిగలదని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి హక్కుగా దక్కిన నీటిని సంపూర్ణంగా వినియోగించుకుంటామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కెనాల్ నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే జలాలను రాజస్థాన్‌కు మళ్లిస్తామని ఆయన వివరించారు. "ఇంతకాలం పాకిస్థాన్ అన్యాయంగా నీటిని పొందింది. ఇకపై ఆ దేశం గొంతు ఎండిపోవాల్సిందే" అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం

1960వ దశకంలో భారత్, పాకిస్థాన్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. అయితే, పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తర్వాత ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆ దేశ నీటి సరఫరా వ్యవస్థ ప్రధానంగా సింధూ జలాలపైనే ఆధారపడి ఉంది. వ్యవసాయానికి వినియోగించే నీటిలో దాదాపు 80 శాతం ఈ ఒప్పందం ద్వారానే లభిస్తోంది. పాకిస్థాన్ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 25 శాతం ఈ నదీ జలాల కారణంగానే వస్తుందంటే, భారత తాజా నిర్ణయం భవిష్యత్తులో ఆ దేశంపై ఎంతటి ప్రభావాన్ని చూపనుందో అర్థం చేసుకోవచ్చు.

## మరో సంచలన కార్యక్రమానికి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలో కిడ్నీ రోగులకు పెన్షన్ మంజూరు చేయడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం గా చెప్పవచ్చు. ఈ నిర్ణయంతో కిడ్నీ రోగులు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉంటుంది. మరోవైపు రాష్ట్రంలోని హెచ్ఐవీ రోగులకు కూడా పెన్షన్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే 13వేల మందికి పైగా హెచ్ఐవీ రోగులు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో త్వరలో అన్ని రకాల కొత్త పెన్షన్ల కోసం లబ్ధిదారుల ఎంపిక జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక శాఖ అనుమతులు సైతం కోరింది. ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే కొత్త పెన్షన్లు అందించడం ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పెన్షన్ల కోసం నెలకు రూ.993 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా చేయూత పథకం కింద ప్రతి నెలా రూ. 4వేలు పెన్షన్ అందించనున్నట్లు పేర్కొంది.

## ఇప్పటిదాకా న్యూస్ రీలే, అసలు సినిమా ముందుంది



అమరావతి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో ప్రజలు చూసింది కేవలం ఒక న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మొదలు కాలేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా వాటిని సమర్థవంతంగా నిర్వర్తించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, నితిన్ గడ్కరీ తన భవిష్యత్ ప్రణాళికలు, పార్టీలో తన స్థానం గురించి పంచుకున్నారు. "ఇప్పటివరకు మీరు చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగించాలి అనే విషయాలను పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ నాకు ఏ బాధ్యత అప్పగించినా దాన్ని చిత్తశుద్ధితో నెరవేరుస్తాను" అని గడ్కరీ తెలిపారు. ఇటీవల తాను రోడ్ల నిర్మాణ పనుల కంటే వ్యవసాయం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత 11 ఏళ్ల మోదీ పాలన గురించి ప్రస్తావిస్తూ, విదర్భ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు కృషి చేయాలన్నదే తన ప్రధాన ఆకాంక్ష అని గడ్కరీ అన్నారు. దేశంలో తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలోని తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. "దేశ జనాభానే దీనికి ప్రధాన కారణం. జనాభా నియంత్రణను భాషాపరమైన లేదా మతపరమైన సమస్యగా చూడకూడదు. దాన్ని ఒక ఆర్థిక సమస్యగా పరిగణించాలి. దేశంలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, జనాభా పెరుగుదల వల్ల ఆ ఫలాలు అందరికీ పూర్తిస్థాయిలో అందడం లేదు" అని ఆయన విశ్లేషించారు. గత రెండు పర్యాయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గడ్కరీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశ ప్రగతికి దోహదపడిన పలు కీలక నిర్ణయాలను, పథకాలను ఆయన ప్రస్తావించారు.

## సీసీటీవీ ఫుటేజ్ బహిర్గతపరచాలని డిమాండ్.. స్పందించిన ఎన్నికల సంఘం

మహారాష్ట్ర : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని బహిర్గతం చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. అటువంటి చర్య చట్టవిరుద్ధమని, ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని స్పష్టం చేసింది. గత ఏడాది మహారాష్ట్రలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, పోలింగ్ సమయంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. ఈ క్రమంలోనే, పోలింగ్‌కు సంబంధించిన 45 రోజుల సీసీటీవీ ఫుటేజీని బయటపెట్టాలని డిమాండ్ చేశాయి. "2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలతో పాటు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు చెందిన ఓటరు జాబితాలను విడుదల చేయాలి. అలాగే, మహారాష్ట్ర ఎన్నికల సీసీటీవీ ఫుటేజీని కూడా ఈసీ బహిర్గతం చేయాలి" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల నేపథ్యంలో ఎన్నికల సంఘం తన వైఖరిని స్పష్టం చేసింది. "సీసీటీవీ ఫుటేజీ ద్వారా ఒక సమూహాన్ని లేదా ఓటర్‌ను తేలికగా గుర్తించే అవకాశం ఉంటుంది. దీనిని బహిర్గతం చేస్తే, ఓటు వేసినవారు, వేయనివారు కూడా సామాజిక వ్యతిరేక శక్తుల నుంచి ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంది. ఓటర్లను బెదిరించేందుకూ ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ఈ ఫుటేజీని బయటపెట్టడం నిబంధనలకు విరుద్ధం. అలా చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు కూడా తలెత్తవచ్చు. ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే ఉద్దేశించినవి.

## ఇజ్రాయెల్‌లోని భారతీయులకు జరిమానా ప్రచారంపై స్పందించిన భారత్



ఢిల్లీ: ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు అక్కడి భారత రాయబార కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో జరిమానాలు లేదా జైలు శిక్షలు విధిస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటువంటి నిరాధారమైన ప్రచారాలను నమ్మవద్దని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం తెలియజేసింది. కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఒక సమాచారం ఇజ్రాయెల్‌లోని భారత పౌరుల్లో ఆందోళన కలిగిస్తోంది. దీని ప్రకారం, ప్రతీ భారతీయుడు ఎంబసీలో రిజిస్టర్ చేసుకుని, వెంటనే స్వదేశానికి తిరిగి వచ్చేయాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని ఆ సందేశంలో పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం దీనిపై స్పందించింది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేసింది. రాయబార కార్యాలయం వద్ద భారత పౌరుల పేర్ల నమోదు అనేది పూర్తిగా వారి సంక్షేమం కోసమేనని అధికారులు వివరించారు. సంక్షోభ పరిస్థితులు తలెత్తినప్పుడు వారిని సులభంగా సంప్రదించడానికి, భారత ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, ఇతర సౌకర్యాలు వారికి అందేలా చూడటానికి ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. అంతే తప్ప, ఇది తప్పనిసరి కాదని, దీనికి ఎలాంటి జరిమానాలు గానీ, శిక్షలు గానీ ఉండవని స్పష్టం చేశారు. కచ్చితమైన సమాచారం కోసం ఎంబసీ విడుదల చేసే అధికారిక ప్రకటనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

## బద్వేల్ లో రెవెన్యూ మరియు పోలీస్ వారి ఆధ్వర్యంలో ఘనంగా యోగాంధ్ర దినోత్సవం





బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి(శుభోదయం న్యూస్ ): స్థానిక ఎస్వివిఆర్ డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో యోగా గురువు అమరేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం.యోగా కార్యక్రమానికి భారీగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు.ఈ కార్యక్రమానికి బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి, డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్, డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ మరియు రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్మాస్టర్ పంగా సుబ్బారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ...



బద్వేల్ నియోజకవర్గ రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేలు నియోజకవర్గంలోని బద్వేలు మండలానికి చెందిన నంది పల్లె గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ హెడ్మాస్టర్ పంగా సుబ్బారెడ్డి మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహం కు వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అధైర్యపడవద్దు ధైర్యం చెప్పారు ఎమ్మెల్సీ మాట్లాడుతూ సుబ్బారెడ్డి విద్యారంగంలో విశేష సేవలు అందించారని, సమాజానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోకల మల్లేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామస్వామి రెడ్డి, మండలం వైస్ ఎంపీపీ చిన్న సుబ్బారెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల అకాడమి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవము




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల జిల్లా పరిధిలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో జూన్ 21 వ తేదిన అనగా శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవంను జరుపుకున్నారు. ఈకార్య్ర కమానికి పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుతాలలో యోగ ఒకటి మనీషి శారీరిక, మానసిక ప్రశాంతతకు మరియు ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకే ప్రపంచంలోని అనేక దేశాలు యోగ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుంది. యోగ అనే పదం సంస్కృత పదమైన ఎజా అనే పదం పుట్టింది. ఎజా అనగా దేనినైనా ఏకము చేయగలగడము. అని అర్థం. ఆసనం అనగా సంస్కృతంలో భంగిమ అని అర్థం. ఈ రెండిటిని కలిపి యోగాసనం అంటారు. మనసును, శరీరాన్ని ఏకం చేసి, అధ్యత్మకంగా ప్రశాంతతను కలిగించేదే యోగ. 2025 వ సంవత్సరపు యోగ థీమ్ ఏమనగా ఒక భూమికి యోగ ఒక ఆరోగ్యం అనగా మనిషి ఆరోగ్యానికి మరియు భూమికి మధ్య గల సంబంధాన్ని జాగ్రత్తగా చూసుకోవడము అని తెలియజేశారు.

## విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని పలు దుకాణాల యందు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, మొదలగు పత్రాలు పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు.దుకాణాల యందలి విత్తన నిల్వలను పరిశీలించి వాటి నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవడానికి ప్రత్తి విత్తన నమునాలను విత్తన పరీక్షా కేంద్రానికి పంపించి,. అదే విధంగా హెచ్టి కాటన్ (హెర్బిసైడ్ టోలరెంట్) స్ట్రిప్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో %ను% నెగెటివ్ వచ్చినది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కేవలము వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే అమ్మకాలు కొనుగోలు చేయాలని, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ సరిగా నిర్వహించుకోవాలని , ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరల కు విక్రయించరాదని , విత్తనం కొన్న ప్రతీ రైతుకు బిల్లు ఇవ్వాలని సూచించారు.

## ప్రపంచం మొత్తం ఆంధ్ర వైపు చూస్తుంది : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించడం ద్వారా ప్రపంచం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం 11వ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3లక్షల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖపట్నంలో నిర్వహించడం ద్వారా ప్రపంచ రికార్డు సృష్టించామని, ఇవి తెలుగు వారందరూ గర్వపడేక్షణాలుగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావడం సంతోషకరమన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ప్రపంచానికి అందించి జూన్ 21వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవం గా నిర్వహించేందుకు ప్రధాని మోడీ చేసిన కృషి మరువలేనిదాన్నరు. మోడీ చేసిన కృషి వల్ల ప్రపంచంలో అన్ని దేశాల్లో యోగా సాధన చేస్తున్నారని తెలిపారు. శారీరక, మానసిక, ప్రశాంతతకు యోగ ఉపకరిస్తుందని అనునిత్యం యోగ సాధన చేయడం ద్వారా పలు రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. దైనందిని జీవితంలో ఎంతో ఉపయోగకరమైన యోగాను భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిత్యం యోగ సాధన చేయడం ద్వారా పని ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ప్రస్తుత బిజీ ప్రపంచంలో యోగాను భాగంగా చేసుకోవటం అత్యవసరం అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి పథంగా అట్టడుగు స్థానానికి చేరుకుందని, వైసిపి ప్రభుత్వ వేధింపులు పడలేక పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని గుర్తు చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామికవేత్తలకు భరోసానివ్వటంతో పాటు వారికి పలు ప్రోత్సాహకాలను ఇచ్చి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నామని యార్లగడ్డ తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేశారని ఇందుకు అనుగుణంగా నియోజకవర్గంలో మల్లవల్లి, వీరపనేనిగూడెం పారిశ్రామిక వాడలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెంకట్రావ్ వివరించారు. మరో 18 నెలల్లో ఈ రెండు పారిశ్రామిక వాడల్లోనూ పూర్తిస్థాయిలో పరిశ్రమలు తమ కార్యకలాపాలు ప్రారంభిస్తాయని యార్లగడ్డ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల సూర్యం, మేడెపల్లి రామ, దయాల రాజేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, కసారినేని రంగబాబు, కుందేటి చంద్రశేఖర్, మున్న రామకృష్ణ, అట్లూరి నాని, కొండపల్లి వెంకన్న, బుల్లియా, సతీష్, బీజేపీ నాయకు చిగురుపాటి కుమారస్వామి, కానూరి శేషు మాదవి, మోహన్, చందు రెడ్డి, జనసేన నాయకులు చీమాట రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య జీవితంలో యోగ ఒక భాగం కావాలి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ప్రజల నిత్య జీవన విధానంలో యోగ అనేది ఒక భాగం కావాలని నవభారత్ హైస్కూల్ కరెస్పాండెంట్ షేక్ ఇమామ్ ఈరోజు పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొంటూ అన్నారు.ప్రస్తుతం



మానవ జీవన విధానంలో అనేక మార్పులు వచ్చాయని, పూర్వం ప్రజలు ఎక్కువగా శారీరక శ్రమ చేసేవారని పారిశ్రామికీకరణ ద్వారా మానవ శ్రమను తగ్గించి యంత్రాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని అందువల్ల మానవులు ఎక్కువ శ్రమ పడటం లేదని దానివల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని దానిని అధిగమించడానికి యోగ మరియు వ్యాయామం చాలా ఉపయోగకరంగా ఉంటాయని అందుకే వాటిని మానవ జీవితంలో ఒక భాగంగా కేవలం యోగా దినోత్సవం నాడు మాత్రమే కాకుండా ప్రతిరోజు నిర్వహించాలని తద్వారా ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చని సూచించారు.. ప్రజల యొక్క మానసిక సమస్యలను దూరం చేసి వారి మనసుల్లో ప్రశాంతతను నింపడానికి యోగ ఒక దివ్య ఔషధమని ఇమామ్ పేర్కొన్నారు. యోగ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు మంచి నడవడిక, సత్ ప్రవర్తన ను కలగజేయవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం చిన్నతనంలోనే స్థూలకాయం వంటి ఆరోగ్య సమస్యలు విద్యార్థిని విద్యార్థులు కూడా ఎదుర్కొంటున్నారని వాటిని యోగాతో పాటు వారి ఆహార విషయంలో కూడా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ముఖ్యంగా జంక్ ఫుడ్ ను విద్యార్థినీ విద్యార్థులకు దూరంగా ఉంచితే వారు ఆరోగ్యంగా ఉంటారని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో షేక్ జాకీర సుల్తానా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఔట్ స్కోరింగ్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి : బి సురేష్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 22 (శుభోదయం న్యూస్): మున్సిపల్ ఇంజనీరింగ్ టెక్నికల్ నాన్ టెక్నికల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి బి సురేష్ డిమాండ్ చేశారు శనివారం కార్మికులు రిలే నిదాన దీక్ష చేపట్టిన శిబిరాన్ని ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలు సందర్శించారు ఈ సందర్భంగా వారికి తమ మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా బి సురేష్ మాట్లాడుతూమున్సిపల్ వర్కర్స్ యూనియన్ , జేఏసీ ఆధ్వర్యంలో గత 13 రాష్ట్రవ్యాప్తంగా గత 40 రోజులుగా రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ టెక్నికల్ నాన్ టెక్నికల్ కార్మికులు దాదాపుగా 16 వేల మంది కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వివిధ రూపాలలో సమ్మె కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఈరోజు గుంతకల్ మున్సిపల్ కార్యాలయం దగ్గర కార్మికులు నిర్వహించుచున్న సమ్మె శిబిరం దగ్గరికి వెళ్లి వారితో మాట్లాడి, వారి సమస్యల మీద ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడడం జరిగినది . రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ టెక్నికల్ నాన్ టెక్నికల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ కార్మికులకు చాలీచాలని జీతాలు ఇచ్చి కార్మికుల శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నాయి. జీవో నెంబర్ 7 ప్రకారం టెక్నికల్ కార్మికులకు 29,200 నాన్ టెక్నికల్ కార్మికులకు 24,500 వేల రూపాయలు ఇవ్వవలసి ఉన్న 15000 రూపాయలు ఇచ్చి ప్రభుత్వం కార్మికులను తీవ్ర మోసం చేస్తున్నది. 15 సంవత్సరాలు సర్వీస్ ఉన్న కార్మికుల అందరినీ పర్మనెంట్ చేయాలి , ప్రతి కార్మికుడిని 62 సంవత్సరాల కు రిటైర్మెంట్ చేయాలి, హెచ్ ఆర్ పాలసీని అమలు పరచాలి, కార్మికులు విధి నిర్వహణలో మరణించడం, శాశ్విత అంగవైకల్యం ఉన్న పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషన్ ను ఇవ్వాలి, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఇవ్వాలి, మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా అన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఇవ్వాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి , తదితర డిమాండ్లన్నిటిని ప్రభుత్వం వెంటనే అంగీకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో మీటింగ్ లో ఆమోదించిన ఎనిమిది గంటల నుంచి పది గంటలకు పెంచే జీవోను వెంటనే ఉపసంబరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ఇవి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా తీసుకొని రావడం జరుగుతున్నది. ఈ లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని వీటిని దేశవ్యాప్తంగా తీవ్రంగా



వ్యతిరేకించడం జరుగుతున్నది. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు మించి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయడానికి పనిగంటలు పెంచడానికి జీవోలు తీసుకొని రావడం జరుగుతున్నది. తన ఎన్నికల మేనిఫెస్టోలో కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న హామీని అమలు పరచకుండా కార్మికులకు తీవ్ర ద్రోహం కూటమి ప్రభుత్వం చేస్తున్నదని మాట్లాడం జరిగినది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము. కార్మికుల ఆందోళన కార్యక్రమాలకు, సమ్మెకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుపుతూ మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, రామ్ దాస్, భాష తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మంచి ఆరోగ్యం



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 22 (శుభోదయం న్యూస్ ): యోగ సాధనతో మంచిఆరోగ్యంతో పాటు ప్రశాంతమైన జీవనం లభిస్తుందని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కే.సీ.హరికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కే.సి హరికుమార్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని అన్నారు. యోగా సాధన ద్వారా మానసిక వికాసం, ఏకాగ్రత పెంచుకోవచ్చని తెలిపారు. యోగా సాధన వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. యోగాని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానికే దక్కుతుందని ఆయనతెలిపారు. మనిషి సంతోషంగా ఉండటానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రోజు యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆయన సిబ్బందిని విద్యార్థులను కోరారు . యోగా వల్ల శారీరిక దారుఢ్యం, మానసిక ప్రశాంతతతో పాటు విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత ,ఆత్మవిశ్వాసం కలుగుతుందన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా యోగాను ఎంతో ప్రాచుర్యంలోకి తీసుకువచ్చిన వారు మన ప్రధాని నరేంద్ర మోడీ అని ఆయన తెలిపారు .ఈ సందర్భంగా కళాశాలలో యోగ మాస్టర్లు భాస్కర్ రెడ్డి ,బాలాజీ లు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు యోగాసనాలను చేయించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి గోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సురేష్ బాబు ,అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఔట్స్ స్కోరింగ్ ఇంజనీరింగ్ ఉద్యోగులకు ఏఐటీయూసీ మద్దతు




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 22 (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ దగ్గర చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సంఘీభావం తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు టీ.సురేష్ మాట్లాడుతూ ప్రధాన డిమాండ్లు 15 సంవత్సరాల పైబడిన ఇంజనీరింగ్ మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలి అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అమలు చేసి అత్యవసర విభాగమైనటువంటి నీటిసరఫరా వీది దీపాలు,పార్కులోటౌన్ ప్లానింగ్ మరియు,ఇంజనీరింగ్ అన్ని విభాగాల వారికి 29,200 ఇవ్వాలి జీవో నెంబర్ 7న రద్దు చేయాలి,హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి సీనాటి ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం నేనే పక్షంలో నా ట్రేడ్ యూనియన్ సంఘాలన్నీ కలిసి పెద్ద ఎత్తున ధర్మా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తునము ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నరసయ్య ప్రజానాట్యమండలీ మండల కార్యదర్శి పుల్లయ్య చేనేత సంఘం కార్మిక సంఘం నాయకుడు నాగేంద్ర సిపిఐ నాయకులు నూర్ భాషా,వినోద్ కుమార్.

## శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆర్. సురేష్ బాబు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 22 (శుభోదయం న్యూస్): శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ ఆర్. సురేష్ బాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు. శనివారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ కే.సీ హరి కుమార్ ,కళాశాల డైరెక్టర్ పి .గోపాల్ చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు. కళాశాలలో గణిత శాస్త్ర( మ్యాథమెటిక్స్) విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ ఆర్ . సురేష్ బాబును నూతన ప్రిన్సిపాల్ గా శ్రీ శంకరానందగిరి స్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ కే.సీ. హరికుమార్ సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి కళాశాల ప్రిన్సిపాల్ గా నియమించిన కరస్పాండెంట్ ను,కళాశాల యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కళాశాల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అధ్యాపక బృందంతో కళాశాల సిబ్బంది సహాయ సహకారాలతో మంచి కళాశాలగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. తనపై నమ్మకంతో కల్పించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అదే సమయంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా డాక్టర్ కె . నటరాజ్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. సురేష్ బాబును, డాక్టర్ నటరాజ్ ను అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థులు వారికి శుభాకాంక్షలు అందజేశారు.

## రైల్వే క్రీడా మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 22 (శుభోదయం న్యూస్): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రైల్వే క్రీడా మైదానంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, మున్సిపల్ కమిషనర్ నయీ అహ్మద్ కౌన్సిల్ సభ్యులు తోపాటు పలువురు ప్రజలు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ మున్సిపల్ సిబ్బంది యోగాసనాలు వేశారు.

## ప్రతి ఒక్కరికి వ్యాయామం అవసరం

## గురజాల శ్రీనివాసరావుకి ఘన సన్మానం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు





శుభోదయం న్యూస్: యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా గత నెల రోజుల నుండి యోగా కార్యక్రమాలలో పాల్గొని, మాస్టర్ ట్రైనీగా సర్వీస్ ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ జే వెంకట మురళీకృష్ణ , చీరాల ఎమ్మెల్యే కొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే శ్రీ వేగేసేన నరేంద్ర వర్మ ద్వారా సన్మానము పొంది, ప్రశంసా పత్రం అందుకుంటున్న ముత్తాయపాలెం పి ఎస్ హెచ్ఎం గురజాల శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెంలో ఘనంగా యోగాంధ్ర - పాల్గొన్న ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. అనంతరం విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, పాఠశాల సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# మహాలక్ష్మి ట్రేడర్స్ యాజమాన్యానికి ఘన సన్మానం కలవగుంట భరత్ రెడ్డి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో గల మహాలక్ష్మీ ట్రేడర్స్ యజమాని పుష్పాల నవనీత్ కుమార్, ఆయన కుమారుడు పుష్పాల వంశీని శనివారం ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి సన్మానించారు. ఇటీవల వీరు కొత్తపేటలో రమణారెడ్డి హాస్పిటల్ ఎదురుగా మహాలక్ష్మీ ట్రేడర్స్ కిరాణా దుకాణం ప్రారంభించడంతో భరత్ రెడ్డి వీరిని సన్మానం చేశారు.వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన కోరుకున్నారు.ఇంటికి అవసరమయ్యే నిత్యవసర సరుకులు నాణ్యమైన వస్తువులు కావాలంటే మహాలక్ష్మి ట్రేడర్స్ కు రావాలని శ్రీకాళహస్తి ప్రజలకు భరత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టింబ, రవి, సురేష్, గోపి, బాలాజీ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బోగోలులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకుశనివారంబోగోలు మండలంలో148యోగా కేంద్రాలలో "యోగఆంధ్ర" కార్యక్రమాలనునిర్వహించారు,మండలపరిషత్అభివృద్ధి కార్యాలయఆవరణలోయం.పి.డి.ఒసుబ్రమణ్యంఆద్వర్యంలో తాసిల్దార్ యస్.శ్రీనివాసరెఢితోకలిసికార్యక్రమాన్నినిర్వహించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూయోగ నిత్యజీవితంలోఒకభాగం చేసుకోవాలని,ప్రతిరోజుయోగా చేసినందువలనఅనారోగ్య సమస్యలుదరిచేరవని,ప్రతిరోజు 20నిమిషాలుపాటుఅందరూయోగచేయాలనిసూచించారు,పై కార్యక్రమంలోమండలపరిషత్ డిప్యూటీయం.పి.డి.ఒనయూమ్ఎపిఒనవీన్,పంచాయితీరాజ్ ఎఇ,రెవెంయుఅధికారులు,యంపిడిఒకార్యాలయసిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియుసచివాలయంసిబ్బంది, అంగన్వాడిసిబ్బంది,పొదుపుమహిళలుఉపాదికూలీలు పాల్గొనగా,అల్లిమడుగుమహిళసంరక్షణకార్యదర్శి జయశ్రీ ట్రైనర్ గావ్యవహరించారు.

# ఆర్ఎస్ఆర్ కళాశాలలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగాడే




(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 11వ అంతర్జాతీయయోగాడే (యోగాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర) ను ఘనంగానిర్వహించినట్లుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిమరియు యోగాసనాలలో30 సంవత్సరాలకుపైగానైపుణ్యంకలిగిన టి.శ్రీరామచంద్ర మూర్తినిఆహ్వానించివారి ఆధ్వర్యంలోయోగడేనుఘనంగా నిర్వహించినట్లువారుతెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూప్రతిదినంయోగ చేసినట్లయితేఆరోగ్యంఎంతగానో ఉల్లాసంగానూఉత్సాహంగాను ఉంటూఎలాంటిరుగ్మతలు లేకుండాజీవితంసాగిపోతూదని తెలిపారు.దీనికిముఖ్య ఉదాహరణమనప్రస్తుతప్రధాన మంత్రినరేంద్రమోధీఅలాగేరమణ మహర్షి,రాందేవ్ బాబావంటివారన్నారు.మనిషి ఆహ్లాదకరంగాఆరోగ్యంగా ఉండడానికిప్రధానమందుయోగానే అనివారుతెలిపారు.పైకార్యక్రమంలోకళాశాలఏవో ఆర్. వి.రమణారెడ్డితోపాటుఅన్ని విభాగాలఅధిపతులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బందితదితరులుపాల్గొనియోగ ఆసనాలువేశారు.



# జడ్పీ హైస్కూల్ సైదాపురం నందు యోగా దినోత్సవ కార్యక్రమం



నెల్లూరు జిల్లా ప్రతినిధి – శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు 11వ యోగ డే దినోత్సవం మండల ఎం పీ డీ వో పురుషోత్తం శివ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని 171 కేంద్రాలలో సుమారు 20,970 మంది మండల సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది విద్యార్థులతో యోగ ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగ టీచర్ గ్రీష్మ, మరియు ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ పిల్లలకు యోగ ఎలా చేయాలో నేర్పించి, యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేత యోగా ఆసనాలు వేయించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బీపీ షుగర్ థైరాయిడ్ లాంటివే కాకుండా పిల్లల్లో ఊబకాయం లాంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువైపోయాయని, దానివల్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ ధనాన్ని సమయాన్ని కోల్పోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సూర్యోదయానికి ముందు నిద్రలేచి యోగా చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తగ్గించుకోవడమే కాకుండా, నిత్యం ఉల్లాసంగా ఆరోగ్యంగా గడపడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. నిత్యం యోగా చేస్తే, హాస్పిటల్ కి వెళ్లాల్సిన అవసరమే ఉండదని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. అనంతరం యోగా శిక్షణరాలు గ్రీష్మను శాలువాతో సన్మానించి నగదు పురస్కారంతో సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో , ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, మండల తాసిల్దారు సుభద్ర, మండల వ్యవసాయ అధికారి హైమావతి, మండల విద్యాశాఖ అధికారి -2 డాక్టర్ సుప్రియ, ఏపిఎం చంద్రశేఖర్ జడ్పీ హైస్కూల్ సైదాపురం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, విద్యార్థులు ఇదితరులు పాల్గొన్నారు.



# యోగాసనం.. ఆరోగ్యానికి సోపానం - యోగా ఆచరిస్తే ఆరోగ్యం.. సాధనతో అనేక ఉప'యోగా'లు



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : యోగాసనం ఆరోగ్యానికి సోపానమని,బాల్యం నుంచే యోగా సాధన చేయాలని గురుబ్రహ్మ కాశీ విశ్వనాథ స్వామీజీ పిలుపునిచ్చారు. యోగా దినోత్సవం పురస్కరించుకుని శనివారం స్థానిక రామకృష్ణ గురుకుల పాఠశాలలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచానికి భారతదేశం అందించిన దివ్య ఔషధం యోగా అని పేర్కొన్నారు. శారీరిక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యవంతుడి కింద లెక్క అని, నిజజీవితంలో మానసిక ఒత్తిళ్లు, చిన్న విషయాలకే గొడవలు, కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడం, చిన్నపాటి సమస్యలకు ఆత్మహత్యలకు పాల్పడడం వంటి సకల రుగ్మతలకు యోగా పరిష్కార మార్గమని సూచించారు. ప్రస్తుత జీవన శైలిలో శారీరక శ్రమ లేకపోవడంతో పలు వ్యాధులు చుట్టుముడుతున్నాయని, జబ్బులను దరిచేరనీయని దివ్య ఔషధం యోగా అన్నారు. యోగా సాధనను దినచర్యలో భాగంగా చేసుకుంటే ఆరోగ్యం చెడిపోకుండా నియంత్రణలోకి తీసుకురావడంతో పాటు చక్కటి జీవనశైలిని అలవర్చుకోవచ్చన్నారు. గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ ఎస్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు పాల్గొని యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు పోటీతత్వం పెరిగి ర్యాంకుల సాధనలో మునిగి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోవడంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులపై చదువుల భారం పెరుగుతూ ఒత్తిళ్లకు గురవుతున్న క్రమంలో పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలలో యోగా ఎంతో కీలక పాత్ర పోషి స్తుందన్నారు. మారిన జీవనశైలితో వచ్చే అనారోగ్యం, నిద్రలేమి, చదువుపై దృష్టి సారించకపోవడం వంటి ఇబ్బందులు అధిగ మిం చాలంటే యోగాభ్యాసం అలవాటు చేసుక ోవాలన్నారు. యోగా సాధన తో ఒత్తిడి తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యం చేకూరడానికి, జ్ఞాపకశక్తి పెరగడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాను గుర్తించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో విద్యార్థులు సూర్య నమస్కారాలు చేయడంతో పాటు వివిధ భంగిమల్లో ఆసనాలు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో సరోజినీ దేవి, ఎంఈఓ శివ నాగేశ్వరరావు,బీజేపీ నేతలు పాశం మట్టారెడ్డి, పుల్లారెడ్డి, నాగిరెడ్డి, ఆత్మకూరి నాగేశ్వరరావు, కట్టమూరి వెంకట నాగేశ్వరరావు పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.





# పల్నాడు మెడికల్ కాలేజ్ హాస్పటల్" బిల్డింగ్ సముదాయాల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా, గురజాల, నియోజకవర్గం, పిడుగురాళ్ల మండలం, బ్రాహ్మణపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న "పల్నాడు మెడికల్ కాలేజ్ %ం% హాస్పటల్" బిల్డింగ్ సముదాయాల నిర్మాణాల స్థితి గతులను సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్ తో కలసి గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు పరిశీలించటం జరిగింది. ఈరోజు వరకు ఎంత పనులు పూర్తయ్యాయి అని, ఎంత నిధులు మంజూరయ్యాయనే విషయాలపై చర్చించారు. అనంతరం హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీల నిర్మాణాల స్థితిగతుల గురించి సంబంధిత అధికారులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడటం జరిగింది.

## పిడుగురాళ్ల పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమైన యోగా దినోత్సవ వేడుకలు



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శీనివాసరావు (శుభోదయం నూస్): స్థానిక మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావుమరియు బీజేపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీ ఏలూరి శశి కుమార్ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులతో కలిసి యోగ చేసిన యరపతినేని..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ ఆరోగ్య వికాసాన్ని పెంచి మానసిక ఆందోళనని తగ్గించి అద్భుతమైన ఔషధంగా భావించే యోగా సాధనకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారన్నారు.యోగ మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని అంతర్జాతీయ స్థాయిలో యోగా యొక్క ప్రాముఖ్యతను నలు దిశలా వ్యాపించేట్లు చేసిన ప్రధాని మోడీని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించాలని మరియు అందరూ ఆచరించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యోగా టీచర్లు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## లేపాక్షి కళా శిల్పాలు ఎంతో అద్భుతం... అపురూపం

### లేపాక్షిలో వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



లేపాక్షి, మండల రిపోర్టర్ – అమరేష్ (శుభోదయం న్యూస్) : ఎంతో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయ కళా శిల్పాలు చాల అద్భుతంగా ఉన్నాయని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. హిందూపురంలోని ఏం జీ ఏం మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని హాజరై వాటిని ముగించుకొన్న తర్వాత మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేరుగా లేపాక్షి కి వీరభద్ర స్వామి దేవాలయానికి విచ్చేశారు. అక్కడికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ఆలయ పూజారులు పూర్ణకుంభాలతో స్వాగతం పలికారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాజీ మంత్రికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ దేవాలయంలో నిర్మించిన లేపాక్షి వీరభద్ర ఆలయ అద్భుత కట్టడాలు శిల్పాలు వాటి యొక్క వివరాలు అరియు మరియు ఆలయ ప్రతిష్ట విశేషాలను చరిత్రకారుడు రఘురామ ద్వారా ఎమ్మెల్యే ,మాజీ మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,మన రాష్ట్రంలో లేపాక్షి కి ఎంతో ప్రసిద్ధి ఉందనీ భవిష్యత్తులో మంచి పర్యాటక రంగంగా ఈ ప్రాంతం నిలిచిపోతుందని%ఖ% అన్నారు. దేశ విదేశాల నుంచి పర్యాటకులు ఈ లేపాక్షి ఆలయానికి విచ్చేస్తుంటారని ప్రధానంగా పర్యాటకులకు ఎంతో చూడదగ్గ ప్రాంతమన్నారు. .ముఖ్యంగా ఈ ఆలయంలో ప్రత్యేకంగా ఏడు పడగల నాగుపాము, సీతాదేవి అడుగు ,రావణాసురుడు, ఆంజనేయులు, ఈశ్వరుడు పార్వతి దేవి, శ్రీకాళహస్తి చరిత్ర, విరూపాన్న, దుర్గాదేవి , రఘురామ స్వామి ,ఏనుగు , అర్థాంతరంగా నిలిచి పోయిన మండపం , జటాయువు ,అతి పెద్ద నంది విగ్రహాలు పర్యాటకులకు ఇవి ప్రత్యేక 8ఆకర్షణగా నిలుస్తాయన్నారు. ఈ దేవాలయంలో భూమిని తాకకుండా ఏర్పడిన స్థంభం ప్రతి ఒక్కరిని అబ్బురుపరిచేలా ఆనాటి నిర్మాణ కారులు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇంకా ఎన్నో అద్భుతమైన శిల్పాలు ఎంతో అందంగా ఆనాటి చిత్రకారులు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించారని కొనియాడారు. దేశంలోని లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని అందుకే ఇక్కడికి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు దేశ విదేశాల నుంచి ఎంతోమంది గొప్ప ప్రముఖ వ్యక్తులు ఇక్కడికి విచ్చేసి ఆలయ ప్రతిష్టను వాటి విశేషాలను క్షుణ్ణంగా తెలుసుకొని ఆచరిస్తుంటారని పేర్కొన్నారు. అనంతరం అతి పెద్ద నంది విగ్రహాన్ని సందర్శించారు. దేవాలయం వద్ద వీరభద్ర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ నిర్వహకులు రాంప్రసాద్ ట్రస్ట్ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సందర్శించి అక్కడే అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు ,ఆలయ ట్రస్టు సభ్యులు రాంప్రసాద్ ఆనంద్, సప్తగిరి కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లింగసముద్రం మండలం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం





లింగసముద్రం, మండలం రిపోర్టర్ – కె సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలంలో అన్ని గ్రామ సచివాలయాల్లో మరియు ప్రభుత్వ పాఠశాలలో యోగా కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామ ప్రజలు గ్రామ నాయకులు మండల స్థాయి నాయకులు అందరూ పాల్గొన్నారు లింగసముద్రం మండల పరిషత్ కార్యాలయము నందు ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన యోగ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మరియు పంచాయతీలో పనిచేయుచున్న ఉద్యోగస్తులు గ్రామ నాయకులు ఆడప రంగయ్య గాలంకి ప్రసాదు జంపాల శివ రిటైర్డ్ హెడ్మాస్టర్ బాలకోటయ్య మరియు ఎం ఈ ఒ శివకుమార్ సీ హెచ్ ఒ శ్రీనివాసులు ఇతర ఉద్యోగస్తులు కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి మాధవ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తయినా సందర్భంగా, కేక్ కట్ చేసి సంబరాలు చేసిన కూటమి నాయకులు



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి: పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే గా చిర్రి బాలరాజు గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన సతీమణి జ్యోతి కూటమి నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాల చేశారు. ఎన్నడూ లేని అభివృద్ధి నీ ఏడాది కాలం లో చేసి చూపించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపి ఉన్నత పదవులు అవరోదించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాలి శ్రీను, సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ, రాజు, గుడపాటి అరుణ కుమార్, బండారు అనిల్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో అన్ని రోగాలు తగ్గుతాయి పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



వర్గల్, మండల రిపోర్టర్ - విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జూన్21: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మీడియాతో మాట్లాడుతూ వేగంగా మారుతున్న యుగంలో ప్రజలు ఎంతో ఒత్తిడి అపరిమిత ఆందోళన మధ్య జీవనం కొనసాగించవలసి వస్తుందని, విద్య, ఉద్యోగ,సామాజిక ఒత్తిళ్ళ మధ్య మానసిక, శారీరక ప్రశాంతత కూలిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జన జీవన విధానంలో భావోద్వేగా బ్లాకేజు లను ఎలా తొలగించుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని ఇట్లాంటి సమయంలో యోగ ఒక శక్తివంతమైన ఆయుధంగా మరియు ఔషధంగా పనిచేస్తుందని అన్నారు. యువతకు జిమ్ శారీరక ఫిట్నెస్ కు మాత్రమే ఉపయోగపడుతుందని యోగ మాత్రం మానసిక ప్రశాంతత ఇస్తుందని తెలిపారు. రోజు యోగా చేసి రోగాల భారీ నుండి తప్పించుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కెటిఆర్ సేన బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షులు - ఎం డి ఆఫ్రోజ్.ప్రభుత్వ అసమర్థత విదానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్టు చేసి గొంతు నొక్కడమే ప్రజాపాలన అని కెటిఆర్ సేన బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షులు ఎం డి ఆఫ్రోజ్ అన్నారు.శనివారం అయన మాట్లడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే ప్రశ్నించే గొంతుక పాడి కౌశిక్ రెడ్డి గారికి హైదారాబాద్ ఎయిర్పోర్ట్ లో అక్రమ అరెస్టు చెయ్యడని వారు తివ్రంగా ఖండించారు ..ఎమ్మెల్యే గారికి మరియు మా బిఆర్ఎస్ పార్టి నాయకులకు కేసులు కొత్తకాదని ప్రబుత్వన్ని హెచ్చరించారు ...బేషరతుగా కౌశిక్ రెడ్డి గారికి విడుదల చేయాలని డిమండ్ చేశారు ..లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసనకార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## బీర్కూర్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో మరియు భరంగేడిగి గ్రామం లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు గ్రామ పెద్దలు మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోంది. దీని మూలాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి. వేదకాలం నుంచే భారతదేశంలో యోగా ఉంది.స్వామి వివేకానంద (1863-1902) పశ్చిమ దేశాలకు యోగాను పరిచయం చేసి వ్యాప్తిలోకి తెచ్చారు.నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేసిన సూచనతో జూన్ 21ని 'అంతర్జాతీయ యోగా డే'గా ఐక్యరాజ్యసమితి 2015లో ప్రకటించింది అని గ్రామ పెద్దలు తెలిపారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ పాఠశాలలో మరియు నాగారం గ్రామం లో గల జయశంకర్ సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడమే జీవిత లక్ష్యంగా పనిచేసే తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పని చేసి తెలంగాణ సాధించిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి దక్కుతుందని, అందుకే తెలంగాణకు నిజమైన తెలంగాణ జాతిపిత ఆయనే అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెంలక్ష్మారెడ్డి,అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య,బత్తిని సహదేవ్ గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి,మల్లం వెంకటేశం, కదిరేని స్వామి,సీలోజు శ్రీరాములు,బంధారపు లింగస్వామి,దంతూరి సత్తయ్య, ఎక్కలదేవి శ్రీనివాస్, కన్నె కంటి శ్రీనివాస్ చారి,కొండూరు సత్తయ్య, దండ మల్లికార్జున్,ఎడవల్లి అనిల్ కుమార్, ఎదురు గట్ల పెద్ద యాదగిరి, రాములు,ఈతాప రాములు,తదితరులు పాల్గొన్నారు.

## టీయుజేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14 వ వర్ధంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా టీయుజేఏసీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించారని ఆయన కొనియాడారు జయశంకర్ సార్ ఆశ సాధన కోసం తెలంగాణ ఉద్యమకాల జాయింట్ యాక్షన్ కమిటీ పని చేస్తుందని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు వరికుప్పల మల్లేశం కాసుల కృష్ణ రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్,మండల అధ్యక్షులు గాజుల యాదగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ కొత్త రామచందర్ ఈతప మల్లేశం,గంధ మల్లగోపాలు జోగు యాదయ్య,నరసింహ గంధమల్ల శ్రీనివాస్ దామోదర్ భూపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ చదువుకు అండగా ఏ జే ఆర్ ఫౌండేషన్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన సూచి సునీత కుమార్తె ప్రవళిక విద్యకు ఏ జే ఆర్ ఫౌండేషన్ ద్వారా పాఠ్యపుస్తకాలు, హాస్టల్ సామగ్రి రూ5,000/విలువైన అందజేయడం జరిగింది.వీరిది నిరుపేద కుటుంబం కాగా ప్రవళిక తండ్రి మూడు సంవత్సరాల క్రితం మరణించారు, ఆమెకు ఒక చెల్లె, ఇద్దరు తమ్ముళ్లు కూడా ఉన్నారు. ప్రవళికఆత్మకూరులోని కస్తూరిబా ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ 9 వ తరగతి చదువుతుంది పేదరికంలో కూడా చదవాలనే ఆమె పట్టుదల,కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి నిషికారెడ్డిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి మనమరాలు వాకిటి నిషికారెడ్డి మొదటి జన్మదిన వేడుకలు నారపల్లి సిబిఎస్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్,మాజీ వైసిపి కుంభం వెంకట్ పాపి రెడ్డి,కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య తుమ్మల యుగంధర్ రెడ్డి,మాజీ మత్స్య గిరి గుట్ట చైర్మన్ కేసిరెడ్డి దయాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కందాల రామకృష్ణ రెడ్డి,బద్దం సంజీవరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ్ గౌడ్,చెరుకు శివయ్య,గుండు దానయ్య,గంగాపురం సతీష్ గౌడ్,వేలిమినేటి సురేష్,కాసుల వెంకన్న,బుర్ర నరసింహ,సుక్క ముత్యాలు,పులి పలుపుల రాములు, ఎస్.కె రసూల్, మరియు మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హఠయోగ ఆశ్రమం యోగా గురువు శంకరాచారి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా - రిపోర్టర్ జి నరహరి (శుభోదయం న్యూస్): అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో యోగ వేడుకలను 21 శనివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ నాకు ఇప్పుడు 72 ఏళ్ల వయసు ఉందని నా ఆరోగ్య రహస్యం ప్రతి రోజూ యోగా చేయడమే అని తెలిపారు. యోగా వల్ల శరీరం, మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి మాట్లాడుతూ, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, శ్వాసపై నియంత్రణ కలిగించే గొప్ప శాస్త్రమని వివరించారు. యోగాను ప్రతిరోజూ ఆచరించడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరిగి, ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని అన్నారు. రక్తపోటు మధుమేహం లాంటి దీర్ఘ కాలిక వ్యాధులను నయం చేయడంలో యోగ బ్రహ్మాస్త్రం లా పనిచేస్తుందని తెలిపారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ యోగ సాధన చేస్తూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో ప్రజల్లో యోగ పై అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ యోగా ఆసనాలతో పాటు అందులోని మెళకువలను ఆసక్తిగా నేర్చుకుంటూ చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, జవహర్ నగర్ మాజీ మేయర్ లు దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, మేకల కావ్య, బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు వచన్ కుమార్, గోగుల సరిత, టీ పీ సీ సీ కార్యదర్శి గోగూరి దేవేందర్ రెడ్డి, జవహర్ నగర్ సీఐ సైదయ్య, అడ్మిన్ ఎస్ ఐ ఇద్రిస్ అలీ, మహిళా ఎస్ ఐ బీ మమత, జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, రాష్ట్ర బీసీ సంఘాల జే ఏ సీ చైర్మెన్ కుందారం గణేష్ చారి, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వివిధ పార్టీల అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరీరి లక్ష్మణ్ ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించిన ఎమ్ ఆర్పీస్, ఎమ్ఎస్పీ నాయకులు




తెలంగాణ స్టేట్ బ్యూరో,దొమ్మాటి శివ కుమార్(శుభోదయం న్యూస్) జూన్ 21:ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖల మంత్రిగా ,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం మంత్రి గా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. అంచలంచెలుగా ఎదుగుతూ మాదిగ సామాజిక వర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యత తీసుకున్నందుకు అభినందిస్తూ, ఈ సందర్భంగా ఎమ్ఆర్ పీఎస్, ఏంఎస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయశారు. అనంతరం హైదరాబాద్ జిల్లా ఎమ్ఎస్పీ, ఏంఆర్పీఎస్ ఉపాధ్యక్షుడు శ్రీ కిషన్ మాదిగ మాట్లాడుతూ...అడ్లూరి లక్ష్మణ్ అంచెలు అంచెలుగా ఎదిగి మంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో ఎమ్ఆర్పీస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదం భరత్ కుమార్ ఆధ్వర్యంలో పహాడి హనుమాన్ దేవాలయ కమిటి, రామ మందిరం దేవాలయ కమిటి, వేములవాడ మరియు కొండగట్టు దేవాలయాలతీర్ద యాత్ర..



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 21: సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు, సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు, ప్రజల సంక్షేమం కోసం, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని,సికింద్రాబాద్ నియోజకవర్గం, అడ్డగుట్ట డివిజన్,పహాడి హనుమాన్ మరియు శ్రీరామ మందిరం దేవాలయాల కమిటీలు ఆదం భరత్ ఆధ్వర్యంలో వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న దేవాలయాలు సందర్శించి, సికింద్రాబాద్ ప్రజలందరూ క్షేమంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అలాగే ఈనెల 28వ తారీఖున ఆదం సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఉన్నందున ఆభగవంతుడు ఆయనను ఆయురారోగ్యంతో సికింద్రాబాద్ ప్రజల్లో ఉండాలని ఈయొక్క యాత్ర చేపట్టడం జరిగింది .సికింద్రాబాద్ నియోజక వర్గంలో రాబోయే రోజుల్లో ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో దేవాలయాలన్నికమిటీలు వేసి అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సమన్వయ కర్త రామిల్ల రాము, పహాడి హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు మూర్తి, లలిత్ కుమార్, విష్ణు, విట్టల్, విజయలక్ష్మి, శ్రీరామ మందిరం చైర్మన్ ఇ. బి. రాజారావు, కమిటీ సభ్యులు దొమ్మాటి శివకుమార్,సంతోష్ చారి, జగదీష్,శంకర్,శైలజ, మరియు ప్రతాప్,ధరమ్, వినోద్,శ్రీను,దుర్గ, నాగమణి తతిదరులు పాల్గొన్నారు.



## త్రివేణి స్కూల్స్‌లో ఘనంగా యోగా దినోత్సవం



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) జూన్ 21: త్రివేణి స్కూల్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈరోజు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ సుధ, సీ.ఆర్.ఓ. వెంకట్రావుతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యోగా గురువు బ్రహ్మ కుమారీస్ జోషి గారి పర్యవేక్షణలో విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా సీ.ఆర్. ఓ వెంకట్రావు మాట్లాడుతూ, యోగా అనేది కేవలం వ్యాయామం కాదని, అది మన జీవిత విధానం అని ఉద్ఘాటించారు. యోగా గురువు జోషి విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను, దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమం యోగా పట్ల అవగాహనను పెంచడమే కాకుండా, విద్యార్థులలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించింది.

## ఆర్య నగర్ అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిపోర్టర్ - జి నరహరి (శుభోదయం న్యూస్): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని లాలాపేట పరిధిలోని ఆర్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన యోగా వేడుకలలో పాల్గొన్న అంగన్వాడి విద్యార్థులు మరియు సూపర్వైజర్ సంధ్య టీచర్ బాలమణి ఈ సందర్భంగా సూపర్వైజర్ సంధ్య మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను ఆచరించడం వల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చునని పిల్లలైనా పెద్దలైనా ఈ రోజుల్లో అందరూ ప్రతిరోజు ఉదయం ఒక గంట యోగా చేయాలన్నారు.

## యోగా తో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): యోగా తో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్ అన్నారు. ఈ మేరకు శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అదనపుజిల్లాన్యాయస్థానంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు.భారతీయ సంప్రదాయం లో యోగ కు ఎంతో ప్రాముఖ్య ఉందని ,యోగాతో మనదేశానికి ప్రపంచ గుర్తింపు వచ్చిందన్నారు.పెరిగిన బిజీ ప్రపంచం లో యోగాను ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఆరోగ్యం గా ఉండాలన్నారు. అనంతరం యోగ గురువు గడ్డం గణేష్ ఆధ్వర్యంలో యోగ ప్రాముఖ్యతను ఆసనాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయకుమార్ , క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్,సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య బల్మూరి అమరేందర్ రావు,ఏలేశ్వరం చంద్రమౌళి,ఆరే మధు, సీతాకారి చంద్రశేఖర్, కాదసి శేఖర్,దాదా సలాం, వరలక్ష్మి,లావణ్య తో పాటు న్యాయవాద ఉద్యోగుల సంఘం నాయకులు ఆసరి శ్రీనివాస్,ఏ.ఓ శ్రీనివాసరాజు, సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.




## ఎన్టిపిసి టౌన్ షిప్ లోని శ్రీ చైతన్య హై స్కూల్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ నేతృత్వంలో




రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్):స్థానిక ఎన్టిపిసి టౌన్షిప్ లోని శ్రీ చైతన్య హై స్కూల్ పాఠశాలలో జూన్ 21 అంతర్జాతీయ యోగా డే సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ గారి నేతృత్వంలో యోగా డే కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. పాఠశాల పి.ఈ.టి శృతి మరియు ఇన్చార్జి శైలజ విద్యార్థిని విద్యార్థులచే యోగాసనాలను వివరిస్తూ చేయించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ నమ్రత మరియు అకాడమిక్ డీన్ అనిల్ కుమార్ యోగ డే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రోజు ఉదయం యోగ చేయడం వలన అందరూ చాలా ఆరోగ్యంతో పాటు మానసికంగా కూడా చాలా దృఢంగా ఉంటారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ మరియు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఐఎస్ఎఫ్ యూనిట్ ఆర్ ఎస్ టి పి ఎస్ రామగుండంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని సిఐఎస్ఎఫ్ యూనిట్, ఆర్ ఎస్ టి పి ఎస్ రామగుండంలో జూన్ 21, 2025న ఉదయం 6.30 గంటలకు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం రాముని గుండాలు లోని సుందరమైన ప్రదేశంలో జరిగింది, ఇక్కడ సీనియర్ కమాండెంట్ శ్రీ అరవింద్ కుమార్, ఇతర సిఐఎస్ఎఫ్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి సామూహిక యోగా సెషన్‌లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, సీనియర్ కమాండెంట్ శ్రీ అరవింద్ కుమార్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు యోగాను రోజువారి జీవితంలో చేర్చడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను హైలైట్ చేశారు. యోగాను క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు మరియు ఒత్తిడి నిర్వహణ పెరుగుతుందని,ఇవి భద్రతా సిబ్బంది యొక్క కఠినమైన విధులకు చాలా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. వారి మొత్తం పనితీరు మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అన్ని సిబ్బంది యోగాను వారి దినచర్యలో భాగంగా స్వీకరించాలని ఆయన ప్రోత్సహించారు.



## ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో యోగా డే మరియు సంగీత దినోత్సవం

### యోగ శరీరానికి ఆరోగ్యం ! సంగీతం మనసుకు ఆనందం!



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి (శుభోదయం న్యూస్):జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో (సంజయ్ గాంధీ నగర్, గోదావరిఖని) విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభంగా యోగా సెషన్ నిర్వహించబడింది. విద్యార్థులు అనుభవజ్ఞులైన గురుదేవుల సూచనలతో వివిధ ఆసనాలు ప్రదర్శించారు. యోగం ద్వారా శరీరానికి ఆరోగ్యం, మనస్సుకు ప్రశాంతత ఎలా సాధ్యమవుతుందో తెలియజేశారు. ఆ తరువాత, ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగీత ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి పాటలు పాడి, సంగీతాన్ని ఆస్వాదించారు. అంతటా సంగీత సాన్నిధ్యం ప్రకాశించింది.ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను, ఆరోగ్యాన్ని మరియు సమాఖ్య భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ చైతన్య సంస్థ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపితమైంది.

## హైదరాబాదు లో శివలాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులకు బుక్స్, బ్యాగ్స్ పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): హైదరాబాద్ జూన్ 21ఖైరతాబాద్‌లోని మూడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శివలాల్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 23వ సంవత్సరంగా పుస్తకాలు మరియు పాఠశాల బ్యాగులు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది విద్యార్థులు లబ్ధిపొందారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు మహేష్ యాదవ్ మాట్లాడుతూ, "ఈ రోజుల్లో తల్లిదండ్రులు కూడా పట్టించుకోని పరిస్థితుల్లో, భగవంతుని ఆశీర్వాదంతో పేద విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది. నా 12 నెలల ఆదాయంలో ఒక నెల ఆదాయాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తానని నిర్ణయించుకున్నాను, అని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటా స్కూల్ ఓపెనింగ్ సమయంలో పుస్తకాలు, వేసవిలో తాగునీటి పంపిణీ, చలికాలంలో దుప్పట్లు పంపిణీ వంటి సేవలు అందించబడుతున్నాయని తెలిపారు. అలాగే పేదవారి మరణాల సందర్భంలో అంత్యక్రియల ఖర్చుగా రూ.3000 నుండి రూ.5000 వరకూ సహాయం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అభినందించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ, 23సంవత్సరాలుగా నిరంతరంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం. ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు రావాలి," అని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్ కూడా మహేష్ యాదవ్ సేవా భావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ యాదవ్, మహేందర్ బాబు, సుధాకర్ యాదవ్, పృథ్వీరాజ్, కె.రాజు, ఖైరతాబాద్ యాదవ సంఘం అధ్యక్షుడు కె.కుమార్ యాదవ్, యాదవ సంఘం ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.మల్లికార్జున యాదవ్, స్థానిక నాయకులు గంగాధర్ యాదవ్, చందు, విశాల్, సుధాకర్ యాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సప్తగిరి కాలనీ లో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): గోదావరిఖని,జూన్ 21 ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏజీఎం అరవింద్ రెడ్డి హాజరై విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు.మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం ఇచ్చిన అమూల్యమైన బహుమతి. నిత్యం యోగా సాధన ద్వారా శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, ఆత్మకు బలమైన స్థైర్యం లభిస్తుంది. విద్యార్థులు చిన్నప్పటి నుండే యోగా సాధనను అలవర్చుకుని, మానసిక శాంతి, ఏకాగ్రత మరియు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి" అని అన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్



మాట్లాడుతూ,యోగా అనేది కేవలం శరీరాసనాలు మాత్రమే కాదు, అది సంపూర్ణ జీవన విధానం. ఇది మనలో ఆత్మవిశ్వాసం, శక్తి మరియు సానుకూల ఆలోచనలను పెంచుతుంది. ప్రతి విద్యార్థి రోజూ కనీసం పది నిమిషాలు యోగా సాధన చేసుకోవాలి అని తెలిపారు. ఇన్‌చార్జ్‌లు వెంకట్ స్వామి, అనిల్, శ్రావంతి, తస్లీం, స్వప్న గారు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకత్వం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం తదితరాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ యోగా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపింది.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నేత గోవర్ధన్ రెడ్డి



పటాన్చెరు ఇన్చార్జి - భాస్కర్ (శుభోదయం న్యూస్): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో తెలంగాణ మార్గదర్శకుడు, విశ్వవిద్యాలయ విద్యావేత్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. జయశంకర్ త్యాగాలను, తెలంగాణ ఉద్యమానికి అందించిన విలువైన సేవలను ఆయన గుర్తుచేశారు. విద్యారంగం నుండి ఉద్యమం వరకు అందరి హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలులు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొగులయ్య, కొత్తపల్లి మల్లేష్ గౌడ్ కుమ్మరి ఆంజనేయులు, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, సత్యనారాయణ, భాస్కర్, చంద్రారెడ్డి, ఆంజనేయులు, బీరప్ప, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

### మహా ధర్నాలో పాల్గొన్న నర్సాపూర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి





పటాన్చెరు ఇన్చార్జి - భాస్కర్ (శుభోదయం న్యూస్): జిన్నారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నాలో పాల్గొన్న నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి బి.ఆర్.ఎస్ నాయకులు బాల్ రెడ్డి నీ ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి రైతులు పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి నరసింహారెడ్డి తోట నర్సింగ్ రావు కావాలి యాదయ్య పొట్టి లచ్చయ్య కోరబోయిన యాదయ్య శ్రీకాంత్ గౌడ్ రాము బాల్రాజ్ యాదగిరి నర్సింలు యాదయ్య భారీ ఎత్తున రైతులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించడం జరిగింది.

## రైతు భరోసా నిధుల విడుదలకు డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ధర్నా



పటాన్చెరు ఇంచార్జ్ - భాస్కర్ (శుభోదయం న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి నేతృత్వం మరియు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "రైతు భరోసా" నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మహా ధర్నా నిర్వహించబడింది.ఈ నిరసన ధర్నాకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జిల్లా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మి రెడ్డి, మాణిక్ రావు, డి.సి.ఏం.ఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్ మరియు మఠం బిక్షపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం, జిన్నారం, పటాన్‌చెరు, అమీన్పూర్ మండలాల్లో కలిపి సుమారు 42,302 ఎకరాల భూమికి రైతులు ఆధారపడుతున్నారు. అయితే ఇప్పటివరకు 27,120 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కాకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి సంక్షోభ



సమయంలో కూడా రైతులకు నిధులు నిలిపివేయకుండా అందించిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు కాకుండా ఉండటం, రైతులపై తీవ్ర అన్యాయం జరగడం, ఇది "కోతల ప్రభుత్వం" అనే వాస్తవాన్ని నలుదిశలా చాటుతోందని వారు అన్నారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తూ వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు తక్షణమే న్యాయం జరగాలని వారు కోరారు.అనంతరం ఏం.ఆర్.ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,గుమ్మడిదల మండలం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్,,జిన్నారం మండలం అధ్యక్షుడు రాజేష్,గుమ్మడిదల మండలం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్,తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్,నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ కి ఘన నివాళులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), జూన్ 21 :తెలంగాణ ఉద్యమం స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్,గిరిజన విద్యార్థి సంఘం.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత2ను ప్రపంచానికి చాటిన మహోన్నత ఉద్యమ శిఖరం,తెలంగాణ సిద్ధాంతాన్ని విశ్వవ్యాప్తం చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఉద్యమ స్ఫూర్తి ప్రదాత,తెలంగాణ ఉద్యమం లో మొదటి పేజీపై లిఖించదగ్గ ఉద్యమ వీరుడు అని కొనియాడారు.నీళ్లు,నిధులు,నియామకం అనే నినాదంతో తన వ్యక్తిగత జీవితాన్ని సైతం త్యాగం చేసిన మహోన్నత పోరాట యోధుడి ఆశయాలను సాధించినప్పుడే ఆయన కి మనమిచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్,గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్,నాయకులు సంతోష్,మహేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలి - కొరిమి వెంకటస్వామి

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరిమి వెంకటస్వామి డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం నాడు విలేకాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రిడేషన్, బస్ పాసుల కొరకు జర్నలిస్టులు ఎంతోమంది ఎదురుచూస్తున్నారని అన్నారు ఇళ్ల స్థలాలు, ఇండ్లు కొరకు ఎంతోమంది వర్కింగ్ జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. వెంటనే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు ప్రభుత్వమే నిర్మించాలని ఆయన అన్నారు. 14 లక్షల రూపాయలను మంజూరు చేసి ఇల్లు నిర్మించాలని ఆయన కోరారు అక్రిడేషన్ కమిటీలు, హెల్త్ కార్డ్మిటీలు, కార్మిక శాఖ పరిధిలోని త్రై ప్రాక్షిక కమిటీలు వెంటనే ఎయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కనిపిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చూపిస్తుందని ఆయన అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్స్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టికర్ పేరుతో కాలయాపన చేస్తుందని ఆయన త్రీవగ మండిపడ్డారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యుల చదువుల కొరకు ఆయా కార్పొరేటు , ప్రైవేట్ స్కూళ్లలో, 50% ఫీజులో రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందని కానీ ఆచరణలో అమలు చేయడం లేదని వెంకటస్వామి ఆరోపించారు. చిన్న, మధ్యతరహా పత్రికలు, యాడ్స్ ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమాపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. జర్నలిస్టులకు 50% రాయితీ చొప్పున రైల్వే పాసులు అమలు జరిగేవని కానీ కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసిందని ఆయన ఆరోపించారు. రాయితీని 50% నుంచి 100% పెంచాలని కుటుంబ సభ్యులకు రైల్ పాసులను వర్తింప చేయాలని వెంకటస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.

## ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ

ఆమనగల్ మండల పరిధిలోని కొనాపూర్ గ్రామంలో శనివారం ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ఫా ఒమేగా సంస్థ దైవ సేవకులు కిరణ్ ఏలైజా మాట్లాడుతూ.. పేదలకి సేవ చేయటం యేసు ప్రభువు మాకు ఇచ్చిన అవకాశమన్నారు. పేదలకి , అనాథలకి,బలహీనులకి యేసు ప్రభువు చేసిన పరిచర్య ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిరుపేదలైన ప్రజలకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కట్ట రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2025

### ప్రాథమిక పాఠశాల, కొప్పునూర్ నుండి హృదయపూర్వక శుభాకాంక్షలు!

,: శనివారం ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మా పాఠశాల విద్యార్థులతో ఘనంగా నిర్వహించాము.శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగాకు ఉన్న ప్రాధాన్యతను పాఠశాల స్థాయిలోనే పరిచయం చేయడం మా ముఖ్య ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు,అనుకలి శివరాముడు , ప్రధానోపాధ్యాయులు అనూష ఉపాధ్యాయులుమధు పాల్గొన్నారు అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు!ఆరోగ్యంగా ఉండండి యోగాన్ని ఆచరించండి!

## జూలై 8న అరుణాచలం కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్ ఏర్పాటు...

### డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి వెల్లడి...

: అరుణాచల పుణ్యక్షేత్ర దర్శిని పేరుతో జూలై 8 సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి అరుణాచలం సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం డిపో మేనేజర్ కార్యాలయం నందు కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ అరుణాచలం కు జూలై 7న సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి మార్గమధ్యంలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానంతరం పదో తేదీ పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకుని గిరి ప్రదక్షిణ అనంతరం సత్తుపల్లి బస్సు బయలుదేరుతుంది అని ఆమె అన్నారు. ఇందుకుగాను పెద్దలకు చార్జీ 5000 రూపాయలు, పిల్లలకు చార్జీ 2510 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు %ు+ూ=ుజదీఖూ.×చీ% లో లాగిన్ అయి 99599 సర్వీస్ నెంబర్ తో రిజర్వేషన్ చేసుకోవచ్చు అని అన్నారు. ఇతర ఖర్చులు అన్నీ భక్తులే భరించాలి అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 సంప్రదించాలి అని కోరారు. భక్తులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నినాదాల కళలో మాస్టర్ డిగ్రీ చేసిన మోడీ : రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ మాటలు ఘనం..చేతలు శూన్యం అన్న చందంగా ఉందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. మోడీ దేశాన్ని ఉగ్రూతలూగించే విధంగా నినాదాలిచ్చే కళలో మాస్టర్ డిగ్రీ చేశారని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. నరేంద్ర మోడీ ఘనంగా 'మేక్ ఇన్ ఇండియా' నినాదాలిస్తారు. కానీ తయారీ రంగంలో భారత్ రికార్డులో స్థాయిలో పడిపోయింది. 2014 నుంచి తయారీ రంగం 14 శాతానికి పడిపోయింది. ఆర్థిక వ్యవస్థకు కీలకమైన తయారీ రంగమే తీవ్ర క్షీణతకు గురైతే.. మేక్ ఇన్ ఇండియా ఎలా సాధ్యం అని ఎక్స్ పోస్టులో మోడీని ఆయన ప్రశ్నించారు. దేశ యువతలో నిరుద్యోగం పెరిగింది. భారత్ చైనా నుంచి దిగమతులు చేసుకోవడం రెండురెట్లు పెరిగిందని రాహుల్ ఎత్తిచూపారు. దేశంలో పరిస్థితి ఇలా ఉంటే ప్రధాని మోడీ మాత్రం నిజమైన పరిష్కారాల కంటే నినాదాలపైనే ఆయన ఎక్కువ దృష్టి సారిస్తున్నారని రాహుల్ ఎక్స్ పోస్టులో మండిపడ్డారు. న్యూఢిల్లీలోని నెహ్రూ ప్లేస్‌లో శివం, సైఫ్ అనే ఇద్దరు ప్రతిభావంతులైన యువకుల్ని కలిశాను. వారితో మాట్లాడిన తర్వాత వారి కలల్ని నెరవేర్చుకోలేకపోతన్నారని నాకు అర్థమైంది. దీన్నిబట్టి చూస్తే.. భారత దేశ యువత ఎన్ని సవాళ్లను ఎదుర్కొంటుందోనని స్పష్టమైందని రాహుల్ ఎక్స్ పోస్టులో హైలెట్ చేశారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్నది.. అభివృద్ధి చేస్తామని చెబుతూ సమావేశమవుతాము కానీ.. కానీ సొంతంగా తయారు చేసేందుకు నిరాకరిస్తున్నాము. దీంతో పొరుగు దేశమైన చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. ఆ దిగుమతుల వల్ల చైనా లాభ పడుతుంది అని రాహుల్ అన్నారు. ప్రధానమంత్రి మోడీకి కొత్త ఆలోచనలు లేవు. భారతదేశ పరిశ్రమలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించడం మానేశారు. ముఖ్యమైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్) పథకాన్ని కూడా మోడీ నిలిపివేశారు. ఇప్పుడు భారతదేశానికి ప్రాథమిక మార్పు అవసరం. అదేమంటే.. నిజాయితీగల సంస్కరణలతో భారతీయ ఉత్పత్తిదారులకు ఆర్థికసహాయమందించాలి. మన దేశం ఇతర దేశాలకు మారిశ్రమల్నిర్కెట్‌గా ఉండడం మానేయాలి. భారత్ సొంతంగా ప నిర్మించకపోతే అది ఎప్పుడూ ఇతర దేశాల నుంచి కొనుగోలు చేస్తూనే ఉంటుందని రాహుల్ హెచ్చరించారు. భారత్‌లో పరిశ్రమల్ని నిర్మించాలని, తయారీ రంగాన్ని అభివృద్ధి చేయాలని రాహుల్ పోస్టులో పిలుపిచ్చారు.

## జగన్‌కు వస్తున్న జనాదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారు.. అందుకే..!




**అమరావతి,:** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేకపోతున్నారంటూ ఫైర్ అయ్యారు వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.. చిత్తూరులో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సతీమణిని పరామర్శించడానికి కుటుంబ సమేతంగా వెళ్లిన మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడు మనస్థత్వంతోనే మామిడి రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు.. ఓ పక్క జిల్లా కలెక్టర్ నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తాం, పల్ప్ ఫ్యాక్టరీలు ఎనిమిది రూపాయలు ఇవ్వాలని ఆదేశాలిచ్చినా.. ఫ్యాక్టరీ యజమానులు మాటవినడం లేదన్నారు. రైతులు మూడు రూపాయలకు ఇస్తామన్నా ఫ్యాక్టరీలు నిరాకరిస్తున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో రైతు అన్నవాడు ఎవ్వరూ సంతోషంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు పెద్దిరెడ్డి.. ఇక, ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైఎస్ జగన్ ప్రశ్నిస్తే ఆయనపై వ్యక్తిగత దూషణకు దిగుతున్నారని అన్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ ప్రజల్లోకి వస్తే.. వారి నుంచి వస్తున్న జనాదరణను చూసి సీఎం చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు

## ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధంలో అమెరికా ప్రమేయం ఉంది..



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్- ఇరాన్ దేశాలు సైనిక, డ్రోన్, క్షిపణి దాడులను వేగవంతం చేశాయి. అయితే, ఈ రోజు (జూన్ 21న) ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ సమావేశం సందర్భంగా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి మాట్లాడుతూ.. అమెరికా యుద్ధంలో చురుకుగా పాల్గొనడం ప్రారంభిస్తే అది "చాలా దురదృష్టకరం" అని అన్నారు. ఇక, ఇజ్రాయెల్ దాడులు ఆపి.. ఇప్పటి వరకు జరిగిన నేరాలకు జవాబుదారీగా ఉంటే, ఇరాన్ దౌత్యం గురించి ఆలోచించడానికి సిద్ధంగా ఉంది అని అరఘ్చి వెల్లడించారు. ఇక, ఇరాన్ అణు కార్యక్రమం, బాలిస్టిక్ క్షిపణుల ఆయుధాగారాల ముప్పును తొలగించడానికి సాధ్యమైనంత కాలం తమ సైనిక కార్యకలాపాలు కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు తేల్చి చెప్పారు. మరోవైపు, శుక్రవారం నాడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ కోసం సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. పరిస్థితులు మరింత దిగజారితే సైనిక చర్యను కూడా పరిశీలిస్తున్నామని అన్నారు. ఇరు దేశాలకు రెండు వారాల పాటు సమయం ఇస్తున్నాను అని పేర్కొన్నారు. ఇక, ఈ వివాదానికి మధ్యవర్తిత్వం వహించే యూరప్ సామర్థ్యంపై ట్రంప్ కూడా సందేహం వ్యక్తం చేశారు. ఇరాన్ యూరప్‌తో మాట్లాడటానికి ఇష్టపడదని డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై హర్షకుమార్ సంచలన ఆరోపణలు..



**హైదరాబాద్, :** పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తోంది.. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా.. ఏపీ ఎలా ఈ ప్రాజెక్టు నిర్మిస్తుందని టీజీ సర్కార్ ప్రశ్నిస్తోంది.. ఈ వ్యవహారాన్ని కేంద్రం దృష్టికి కూడా తీసుకెళ్లారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అయితే, అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ బనకచర్లపై సంచలన ఆరోపణలు చేశారు.. జేబులు నింపుకోవడానికే 81 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారని విమర్శించారు హర్షకుమార్. ముందు పోలవరం పూర్తి చేయకుండా.. బనకచర్ల ప్రాజెక్టు ఎందుకు అంటూ ప్రశ్నించారు. మరోవైపు, రాజధాని అమరావతిలో 90 శాతం భూములు ఖాళీగా పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ విధానాలు సరిగా లేవని విమర్శించారు. యోగా డే పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ మెప్పు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాపత్రయ పడుతున్నారని ఆరోపించారు అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్..

# ఉపాధి కూలీలకు 'న్యాయం'




పశ్చిమ బెంగాల్‌లో మూడేళ్లుగా నిలిపివేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని ఈ ఏడాది ఆగస్టు ఒకటి నుంచి మళ్లీ ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కోల్‌కతా హైకోర్టు బుధవారం తీర్పునివ్వడం హర్షణీయం. 'ఉపాధి హామీ చట్టాన్ని ఎప్పటికీ నిలిపేసే హక్కు ఎవరికీ లేదు. ఇది చట్టబద్ధ హక్కు' అని హైకోర్టు పేర్కొనడం కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిది. నిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించవచ్చు కానీ, లక్షల మంది పేద గ్రామీణ కార్మికులకు ఉపాధి హక్కు నిలిపివేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రంలో అమలు చేస్తున్నప్పుడు ఎలాంటి చట్టవిరుద్ధ లేదా అక్రమాలు జరగకుండా నిరోధించడానికి కేంద్రం చర్యలు తీసుకోవచ్చునని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా అవినీతికి కళ్లెం వేసినట్టే! అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, రికవరీలు కూడా జరిగాయని, ఈ మొత్తాన్ని పశ్చిమ బెంగాల్‌లోని ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ రాష్ట్ర నోడల్ ఏజెన్సీ బ్యాంకు ఖాతాలో జమ చేసిన విషయాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. ఉపాధి హామీని శాశ్వతంగా కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచడాన్ని ఊహించ లేమని, రాష్ట్రంలో కొనసాగించ డానికే కోర్టు ప్రయత్నం చేస్తుందని ధర్మాసనం పేర్కొనడం ప్రశంసార్హమైనది. ఇంట్లో ఎలుకలున్నాయని ఇంటిని తగులబెట్టిన చందంగా అవినీతి చోటు చేసుకుందన్న పేరుతో కేంద్రం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టాన్ని గత మూడేళ్లుగా నిలిపివేసింది. ఆ కేసులో ఉన్నత న్యాయస్థానం సానుకూల తీర్పునిచ్చి గ్రామీణ పేదలకు న్యాయం చేసింది. పనుల్లేక బెంగాల్ నుండి లక్షల మంది పేదలు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నా టీఎంసీ, బీజేపీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచ నీయం. స్వార్థ రాజకీయ ప్రయో జనాల కోసం వేల కోట్ల రూపాయల వేతనాలు పేదలకు అంద కుండా మూడేండ్లుగా ద్రోహం చేశాయి. గత మూడేండ్లుగా గ్రామీణ పేదలు ఉపాధి కోసం పెద్దయెత్తున ఉద్యమాలు చేయడం, అందులో భాగంగా ఎఐఎడబ్ల్యుయు, ఎఐకెఎస్, సీఐటీయూ ఆధ్వర్యాన ఏప్రిల్ 20న లక్షల మందితో మార్చ్ టు బ్రిగేడ్ కార్యక్రమం నిర్వహించడం దేశానికి తెలుసు. న్యాయస్థానం రాజ్యాంగం, చట్టాలనుబట్టి తీర్పులివ్వడం సహజమే కానీ ఇటువంటి ఉద్యమాల ప్రభావం కూడా పడకమానదు. న్యాయమూర్తులు రోజూ మీడియాను పరిశీలిస్తుంటారు. గ్రామీణ పేదల బాధలకు స్పందిస్తుంటారు. ఇలాంటి అంశాలు వారిపై పరోక్ష ప్రభావాన్నయినా వేయక మానవు. ఏది ఏమైనా కోల్‌కతా హైకోర్టు తీర్పు ముమ్మాటికీ ప్రజల హక్కుల విజయానికి సంకేతం. వామపక్షాల ఒత్తిడి ద్వారా సాకారమైన ఉపాధి హామీ చట్టం పట్ల బీజేపీకి తొలినుండీ కంటగింపే! అందుకే నరేంద్ర మోడీ అధికార పీఠాన్ని అధిష్టించినప్పటినుండీ కేంద్ర బడ్జెట్‌లో 'ఉపాధి' కేటాయింపులకు కోత పడుతూనే వుంది. కోవిడ్ బాధిత సంవత్సరాలు మాత్రమే అందుకు మినహాయింపు. ఈ ఏడాది కూడా కేటాయింపులకు కోత పెట్టారు. పైపెచ్చు ఏడాదికేడాది వేతన భాగం తగ్గించి మెటీరియల్‌కు, యంత్రాలకు కేటాయింపులు పెంచుతున్నారు. అన్నివిధాలుగా శ్రమజీవులు నష్టపోతున్న పరిస్థితి. చట్టం ప్రకారం ఏడాదిలో సాధారణంగా వంద రోజులు, కరువు ప్రాంతాల్లో నూట యాభై రోజులు పని కల్పించాలి. కానీ వాస్తవానికి అందులో సగం రోజులే పని కల్పిస్తున్నారు. వేతన బకాయిలు షరా మామూలే! ఏడాదికి రెండువందల రోజుల పని కల్పించాలని, దినసరి వేతనం రూ.600కు పెంచాలని గ్రామీణ పేదలు కోరుతున్నవి ఎంతో న్యాయమైనవి. వాటిని అంగీకరించి అమలు చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ప్రజల కొనుగోలు శక్తి దిగజారిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో సైతం ఉపాధి చట్టాన్ని అమలు చేయడం అవసరం. కానీ కార్పొరేట్లకు లక్షల కోట్లు కట్టబెట్టే ప్రభుత్వాలు పేదలకు ఆమాత్రం ఇవ్వడానికి కూడా సిద్ధపడడం లేదు. కాబట్టి పేదలు తమ న్యాయమైన కోర్కెను సాధించుకోవడానికి ఉద్యమించడం తప్ప వేరే దారి లేదు. అటువంటి ఉద్యమాలకు సానుభూతి, సంఘీభావం తెలపడం, తోడ్పాటునందించడం అవసరం.

# కులగణనతో కొత్త ప్రయాణం




కాంగ్రెస్ ప్రకటించి, ఆ తర్వాత సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామని చెప్పి, కులగణనను పక్కకు పెట్టింది. ఒకప్పటి విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలుచుకుని నాలుగేళ్ల నుంచి కాంగ్రెసు పార్టీ కార్యాచరణ అంతా దాని చుట్టూనే తిప్పుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా ఆధిక్యతను సాధించకుండా చేయడంలో కాంగ్రెస్ ప్రచారం బాగానే తోడ్పడింది. మోడీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రచారానికి ఉధృతిని ఉరవడిని తీసుకొచ్చారు. దేశంలోనే మొట్టమొదటి

మార్చి 1, 2027 నుండి జరిగే జనగణనతోపాటు కులగణన చేపట్టేందుకు కేంద్రం అంగీకరించింది. భారతదేశంలో కులగణన చేపట్టాలని చాలా కాలంనుండి, వివిధ వర్గాలనుండి బిసి సంఘాల డిమాండు వస్తున్నప్పటికీ కేంద్రం ఎస్‌సి, ఎస్‌టి వరకు మాత్రమే జనగణనలో చేర్చటం జరిగింది. ఇప్పుడు ఎత్తులు పైఎత్తులతో నిర్ణయాలు తీసుకోవటం రాజకీయాల్లో సహజం. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారు. హిందూ సమాజ ఏకీకరణకు, హిందూ సంస్కృతిపై ఆధారపడే జాతీయవాదానికి కులభావాలు, మమకారాలు అడ్డంకిగా ఉన్నాయన్నది సంఘ్ పరివార్ సైద్ధాంతిక అవగాహనగా ఇప్పటివరకు చలామణి అయింది. అందుకే కాంగ్రెస్ వైపు నుండి కులగణనకు సంబంధించి ఎన్ని సవాళ్లు ఎదురైనా బిజెపి నుంచి గాని, ఆర్‌ఎస్‌ఎస్ నుంచి గాని తమ విధానం ఇది అంటూ స్పష్టమైన ప్రకటనలు రాలేదు. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ బిజెపి వైపు నుంచి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ లోక్‌సభలోని వ్యతిరేకించారంటూ విమర్శలు కురిపించారు. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరా గాంధీయే తొక్కిపెట్టారని ఆరోపణలు ఎక్కుపెట్టారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా సమయ, సందర్భాలను బట్టి అలాంటి ప్రకటనలు చేయలేదని చెప్పలేం. 2011లో జనగణనతోపాటు కులగణన చేస్తామని ఆనాడు సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశామని, దాన్ని మోడీ విమర్శించలేరని రేవంత్ రెడ్డి ఒకటికి పదిసార్లు చెప్పారు.ఒక రకంగా ఇప్పుడు అదే నిజమైంది. అయితే కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రం భవిష్యత్తులో రాజకీయంగా మళ్ళీ ఇబ్బంది పెట్టకుండా దీన్ని ఒడుపుగా అందుకొని తనకు ఉపకరించే రీతిలో ప్రయోగించుకోవటానికి బిజెపి సిద్ధమైంది. దీంతో ఎంతవరకు సఫలం అవుతుందో ఇప్పుడే చెప్పలేం. కానీ కులగణనపై కాంగ్రెస్ అనుకున్నంత స్థాయిలో రాజకీయంగా మరింత విజృంభించకుండా బిజెపి పావులు కదిపిందని అర్థం. వ్యూహ ప్రతివ్యూహాలు ఎలా ఉన్నప్పటికీ కుల జనాభాను ఎలా సేకరిస్తారు అన్న దానిపైనే భవిష్యత్తు ఫలితాలు ఆధారపడి ఉంటాయి. కులంతోపాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయ రంగమే చాలా ఒడిదుడుకులకు లోను కావాల్సి వస్తుంది. కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. అందుకోసం రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతున్నది. నిజానికి కాంగ్రెసుతోపాటు ప్రాంతీయ పార్టీలు కూడా అదే డిమాండ్‌ను ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. తెలంగాణలో చేపట్టిన కులగణనతో బిజెపి వర్గాలలో ప్రకంపనలు మొదలైనవి. 2027 మార్చి 1వ తేదీనుంచి చేపట్టే జనాభా లెక్కల సేకరణలో అంతర్భాగంగా కులాలవారీగా జనాభా గణాంకాలు కూడా సేకరించాలని నిర్ణయించడం దేశంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈసారి రెండు దశల్లో జనగణన నిర్వహిస్తున్నారు. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేసింది. జూన్ 16 న గజిట్ విడుదల చేస్తున్నట్టు పేర్కొంది. భారతదేశంలో జనాభా లెక్కలను మొదటిసారిగా బ్రిటిష్ కాలంలో 1872లో చేపట్టడం జరిగింది. ఆ తర్వాత 1881 నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి దేశజనాభాను లెక్కించడం జరుగుతున్నది. మన దేశంలో జనాభా పెరుగుదల రేటు ఏకరీతిగా కనపడదు. 1901 నుండి 1921 మధ్య కాలంలో జనాభా వార్షిక పెరుగుదల రేటు కేవలం 0.2 శాతం మాత్రం ఉండగా, 1921- 51 మధ్యకాలంలో 1.2 శాతానికి పెరగడం జరిగింది. ఇక 1951- 81 కాలంలో 2.3 శాతంగా ఉన్న వార్షిక పెరుగుదల రేటు వల్ల 32 కోట్ల జనాభా అదనంగా పెరిగింది. 1951లో 36 కోట్ల ఉన్న దేశజనాభా 2001 నాటికి 102 కోట్లకు పెరగడాన్ని బట్టి మన దేశంలో 1.9 శాతం ఉన్నది. అయితే 1981 నుండి మాత్రం జనాభా పెరుగుదల రేటు తగ్గుతూ వస్తుండడం ఒక రకంగా శుభపరిణామమే. కానీ, అధిక జనాభా కలిగి ఉన్న మధ్య భారత రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల సమస్య తీవ్రతను గ్రహించాలి. 2021లో జనగణన నిర్వహించాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత జనగణన జరుగుతున్నది. ఈసారి జరిగే జనగణనకు విశేషమైన ప్రాధాన్యం ఉంది. కులాల జనాభా లెక్కలు కూడా సేకరించబోతున్నారు. కులగణన కోసం ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తోపాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కులసంఘాలు కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచారు. ఇప్పటికే బీహార్, తెలంగాణలో రాష్ట్రప్రభుత్వాలు సొంతంగా కులగణన నిర్వహించాయి. దీంతో దేశమంతటా ఈ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్లు ఊపందుకున్నాయి. కులగణన వివరాల ఆధారంగానే ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తే ఆ వర్గాలకు మేలు జరుగుతుందని మేధావులు, నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కులగణనకు ఆమోదం తెలిపింది. కులగణన సేకరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదా: తెలంగాణలో 134 కులాలు బిసి లిస్టులో ఉన్నాయి. కానీ కేంద్ర ఒబిసి లిస్టులో 86 కులాలు మాత్రమే ఉన్నాయి. సెన్సెస్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతున్నది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతున్నది. కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. సమగ్రంగా పారదర్శక విధానాలతో కులగణన చేపట్టాలి. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో ముఖ్యంగా విద్య, ఆరోగ్యాలలో ఘన స్థానాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# ప్రధాని మోడీ దౌత్యచాతుర్యం



కొన్ని నెలల నిశ్శబ్దం తరువాత ప్రధాని నరేంద్ర మోడీ కెనడాలో జి7 దేశాల సదస్సులో తన దౌత్య చాకచక్యాన్ని ప్రదర్శించి భారత్‌కు అనుకూలంగా రెండు అంశాలను తిరిగి సరిచేయగలిగారు. మొదటిది భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య సయోధ్య తానే కుదిర్చి కాల్పుల విరమణ చేయించానని ట్రంప్ చేస్తున్న ప్రచారానికి అడ్డుకట్ట వేయగలిగారు. రెండోది గత రెండేళ్లుగా భారత్ కెనడా దేశాల మధ్య దౌత్యసంబంధాల్లో ఏర్పడిన ప్రతిష్టంభనకు ముగింపు పలికారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు జి7 సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం నాడు ట్రంప్‌తో దాదాపు 35 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాల నేపథ్యంలో జాతీయ భద్రతా మండలి సమావేశంలో పాల్గొనడానికి ఒక రోజు ముందుగానే ట్రంప్ కననిస్కిస్ నుండి అమెరికాకు వెళ్లిపోయారు. దీంతో మోడీ ట్రంప్ ముఖాముఖీగా కలుసుకుని చర్చించే అవకాశం లేకపోయింది. దాంతో మోడీ ఆయనతో టెలిఫోన్‌లో సంభాషించవలసి వచ్చిందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మే 710 తేదీల్లో పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన పరిణామాలే వారిమధ్య సంభాషణల్లో చోటు చేసుకున్నాయని మిస్రీ తెలిపారు. భారత్ పాకిస్తాన్ కాల్పుల విరమణ (%ూఖుఎఅర్ఖుఅ ఎఘుంవ టఅతీవ%) లో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం ఏదీ లేదని, అలాగే ఇందులో వాణిజ్య ఒప్పందాల ప్రభావం కూడా లేదని, ఉభయ దేశాల మిలిటరీ నాయకత్వాల మధ్య అంగీకారం కుదిరిందని ట్రంప్‌కు మోడీ వివరించారు. పాకిస్తాన్ అభ్యర్థించడం వల్లనే భారత్ కాల్పులను ఆపగలిగిందని మోడీ వివరించారు. ఇక యుద్ధం ఆపకపోతే మీతో వాణిజ్యం ఆపేస్తానని భారత్‌ను ట్రంప్ బెదిరించారని వచ్చిన వార్తలపై కూడా మోడీ ట్రంప్‌నకు స్పష్టతనిచ్చారు. ఇదంతా విన్నాక ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ సాగిస్తున్న పోరుకు ట్రంప్ మద్దతు పలికారు. ఈ పర్యవసానాల ఫలితంగానే ఇన్నాళ్లూ భారత్ పాకిస్తాన్ మధ్య తానే శాంతి ఒప్పందం కుదిర్చి, యుద్ధం ఆపగలిగానని బాహాటంగా చెప్పకొచ్చిన ట్రంప్ ఇప్పుడు ఆ రెండు దేశాలే తమకు తాము ఒప్పందం కుదుర్చుకున్నాయని, ఇందులో తన మధ్యవర్తిత్వం ఏదీ లేదని ప్రకటించడం గమనార్హం. ఈ టెలిఫోన్ సంభాషణలో చివర్లో మోడీని ట్రంప్ అమెరికాకు ఆహ్వానించారు. కెనడాలో జి7 శిఖరాగ్ర సదస్సు ముగిశాక తిరుగు ప్రయాణంలో అమెరికాకు వచ్చిపోవాలని మోడీని ట్రంప్ కోరారు. క్రొయేషియాలో పర్యటించాల్సి ఉన్నందున అమెరికాలో పర్యటించడం కుదరదని ట్రంప్‌నకు మోడీ సుతిమెత్తగా చెప్పి ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించడం ప్రత్యేకంగా గమనించాల్సిన అంశం. ఈ సందర్భంగా భారత్‌లో ఈ ఏడాది తరువాత జరగనున్న క్వాడ్ సదస్సుకు ట్రంప్‌ను మోడీ ఆహ్వానించడం కొసమెరుపు. మోడీ జి7 సదస్సు అధ్యక్ష ఉపన్యాసంలో ట్రంప్ పేరు ప్రస్తావించకుండా బాధిత దేశానికి, ఉగ్రవాద దేశానికి కృత్రిమ సమానత్వాన్ని అమెరికా అధినేత ఆపాదించడాన్ని ఆక్షేపించారు. మోడీతో టెలిఫోన్ సంభాషణ తరువాత కూడా శ్వేతభవనం వద్ద మీడియాతో ప్రపంచం లోని దేశాల మధ్య సంఘర్షణలను నివారించే శాంతిదూతగా తనకు తాను ఆపాదించుకుంటూ యుద్ధాలను తాను ఆపగలిగానని ప్రస్తావించారు. ట్రంప్ యూటర్న్ అయినప్పటికీ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ట్రంప్ వైఖరిపై విపక్షాలు తీవ్ర నిరసన తెలియజేసిన నేపథ్యంలో మోడీ తన వైఖరిని ట్రంప్‌కు గట్టిగా వివరించడంలో కృతకృత్యులయ్యారు. జి7 సదస్సు సందర్భంగా మోడీ చెప్పుకోదగిన కీలకమైన మరో అంశాన్ని సాధించగలిగారు. భారత్ కెనడా మధ్య గత రెండేళ్లుగా దౌత్యపరమైన ప్రతిష్టంభనకు ముగింపు పలికారు. వీలైనంత త్వరలో భారత్, కెనడా దేశాల్లో పరస్పరంగా హైకమిషనర్లను తిరిగి నియమించుకోవడానికి నిర్ణయం తీసుకున్నారు. జస్టిన్ ట్రూడో వారసుడు మార్క్ కార్నీ జి7 సదస్సులో మోడీతో చర్చలు జరిపిన తరువాత ఉభయ దేశాల మధ్య దౌత్య విభేదాలను పరిష్కరించుకుని సంబంధాల పెంపునకు నిర్ణయించడం దౌత్యపరంగా విజయం సాధించినట్టే. ట్రంప్ టారిఫ్‌ల భారానికి కెనడా ఆర్థికంగా అతలాకుతలమవుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశం కూడా చర్చల్లో చోటు చేసుకుంది. ఇదిలా ఉండగా భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు కెనడా కేంద్రంగా మారుతోందని భారత్ గత కొన్నాళ్లుగా ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నా పట్టించుకోని కెనడా ప్రభుత్వంలో ఇప్పుడు మార్పు వచ్చింది. భారత్‌లో హింసను ప్రోత్సహించడానికి, దాడులు చేయడానికి అవసరమైన నిధులు సమకూర్చుకోడానికి ఖలిస్థానీ అతివాదులు కెనడాను తమ స్థావరంగా వినియోగించుకుంటున్నారని కెనడా ఒప్పుకోవడం విశేషం. ఈ మేరకు కెనడా నిఘా సంస్థ నివేదిక వెల్లడించింది. భారత్ లోని పంజాబ్ ప్రాంతంలో ప్రత్యేక ఖలిస్థానీ దేశం తీసుకు రావాలని ఈ అతివాదులు కుట్రలు పన్నుతున్నారని ఆ నివేదిక హెచ్చరించింది. 2023 లో ఖలిస్థానీ వేర్పాటువాద నేత హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య సంఘటనతో భారత్, కెనడా దేశాల మధ్య విభేదాలు తీవ్ర రూపం దాల్చాయి. నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని సాక్షాత్తు ఆనాటి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోనే ఆరోపించడంతో దౌత్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. అయితే కెనడాలో కొత్తగా మార్క్ కార్నీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత భారత్‌తో దౌత్య సంబంధాలను తిరిగి పునరుద్ధరించుకోవాలని కెనడా ఆకాంక్షించింది. జి7 దేశాల కూటమిలో భారత్‌కు సభ్యత్వం లేకపోయినా భారత ప్రధాని మోడీని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ప్రత్యేకించి ఆహ్వానించడం కీలక మలుపు.

## ఇజ్రాయెల్- ఇరాన్ ఉద్రిక్తతపై స్పందించిన సోనియా గాంధీ..



**న్యూఢిల్లీ,:** ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్పందించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఆమె ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది గొంతు కోల్పోవడం కాదు.. విలువల సర్పణ" అని ఆమె పేర్కొన్నారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్- భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్- ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

## అసెంబ్లీ ఎన్నికలకు ముందు
## సీఎం నితీశ్ కుమార్ కీలక నిర్ణయం.. ట్రిపులైన పెన్షన్లు!



**న్యూఢిల్లీ,:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు వస్తుండటంతో.. ప్రజలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. బీహార్‌లోని వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు అందించే పింఛను సొమ్మును పెంచేశారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.400 పెన్షన్ మొత్తాన్ని దాదాపు ట్రిపుల్ చేసి.. రూ.1,100లకు పెంచుతున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. అయితే, పెంచిన పెన్షన్లు జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీనివల్ల కోటి మందికి పైగా లబ్ధిదారులకు పింఛన్లు అందుతాయి. సామాజిక భద్రతా పింఛన్ పథకం కింద వృద్ధులు, వికలాంగులు, వితంతువులైన మహిళలు అందరికీ ఇకపై రూ.1,100 మా ప్రభుత్వం అందించనుంది అని ప్రకటించారు. ఈ విషయం మీకు తెలియజేస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది.. జులై 1 నుంచి లబ్ధిదారులకు ఈ మొత్తం పెన్షన్ పంపిణీ చేయనున్నామని తేల్చి చెప్పారు. అదే నెల 10వ తేదీ వరకు అందరికీ అందించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని సీఎం నితీశ్ కుమార్ పేర్కొన్నారు. కాగా, బీహార్ రాష్ట్రంలోని వృద్ధులు సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకే మా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది అని రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తెలిపారు. ఆ దిశగా తాము కృషి చేస్తున్నాం అని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా రాసుకొచ్చారు. ఇదిలాఉండగా.. ఈ ఏడాది చివర్లో బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు జనతాదళ్ (యూనైటెడ్), ఎన్డీయే, ఆర్జేడీ తీవ్ర ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ క్రమంలోనే నితీశ్ కుమార్ తన ఎన్నికల వ్యూహాన్ని అమల్లోకి తీసుకొచ్చారు.

## పాక్ నీటి కొరతకు సిద్ధంగా ఉండాలి..
## సింధూ జలాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,:** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఈ ఒప్పంద నిబంధనలను పదేపదే ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లూ దాయాది అన్యాయంగా భారత నీటిని వాడుక చేసిందని, ఇకపై ఆ దేశం నీటి కొరతకు ఎదురుకావాల్సిందేనని హెచ్చరించారు. ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. అంతర్జాతీయ ఒప్పందాలను తులతూలకుండా రద్దు చేయలేమని, కానీ సింధూ ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు మాత్రం భారత్‌కు ఉంది. అదే చేశామని అని వివరించారు. 1960లో కుదిరిన ఈ ఒప్పందం శాంతి, పురోగతి లక్ష్యాలతో ఏర్పడిందని, అయితే పాకిస్థాన్ నిబంధనలు ఉల్లంఘించిన వేళ భారత నిర్ణయం తగినదేనని పేర్కొన్నారు. భారతదేశానికి హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. కెనాల్ నిర్మాణం ద్వారా పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తామని, పాకిస్థాన్ అన్యాయంగా ఉపయోగించుకున్న నీటి ప్రవాహం ఇక ఆ దేశానికి అందదని అని షా చెప్పారు. పాకిస్థాన్ వ్యవసాయం, నీటి వనరులు అత్యధికంగా సింధూ నదులపై ఆధారపడిన నేపథ్యంలో, భారత్ తీసుకున్న తాజా నిర్ణయం ఆ దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనుంది. 80 శాతం వ్యవసాయ నీరు ఈ ఒప్పందం ద్వారానే లభించేది. పాక్ జీడీపీలో సింధూ జలాల వాటా 25 శాతమని చూస్తే, భారత్ తాజా విధానం ఆర్థికంగా ఎంతగానో ప్రభావం చూపనుందని అర్థమవుతుంది. ఈ సందర్భంగా అమిత్ షా, నియోజకవర్గాల పునర్విభజనపై కూడా మాట్లాడారు. "ఇందుకు ఎవరూ ఫిర్యాదు చేసే పరిస్థితి లేదు. సమతుల్యతతో ప్రక్రియ కొనసాగుతుంది. 2026లో తమిళనాడులో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో డీఎంకే ఈ అంశాన్ని వ్యతిరేకిస్తోంది," అని ఆయన విమర్శించారు. అలాగే, మహిళా రిజర్వేషన్ల విషయాన్ని ప్రస్తావిస్తూ, "2029లో జరగబోయే లోక్‌సభ ఎన్నికలు మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌తోనే జరగబోతున్నాయి," అని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు.

## మరో నాలుగేళ్లు రైతులకు ఇబ్బందులు తప్పవు: పెద్దిరెడ్డి

చిత్తూరు జిల్లా: జిల్లాలో మామిడి రైతుల పరిస్థితి దారుణం ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు బీవీరెడ్డి కాలనీలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సతీమణి నీరజను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి కాయలు కొనుగోలు చేసేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు ముందుకు రావడం లేదన్నారు. వైఎస్ జగన్ పాలనలో మామిడి రైతులకు మేలు జరిగింది. గత మూడేళ్లుగా కిలో మామిడి సరాసరి రూ.25 రూపాయలకు అమ్మకం చేశారు. గత ఏడాది కిలో మామిడి 27 రూపాయలుపైనే అమ్మకం చేశారు. కూటమి ప్రభుత్వం పాలనలో కిలో మూడు రూపాయలకు అమ్మకం చేద్దామన్న కొనుగోలు చేయని దుస్థితి ఏర్పడింది. చంద్రబాబు గతంలో వ్యవసాయం దండగ అన్న వ్యక్తి.. ఈరోజు రైతులకు ఏవిధం మేలు చేస్తాడు. రాష్ట్రంలో మామిడి, మిర్చి, పొగాకు, టమోటా పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు. మరో నాలుగేళ్లు రైతులకు ఈ పాలనలో ఇబ్బందులు తప్పవు" అని పెద్దిరెడ్డి అన్నారు.

రైతులకు ఏడాదిగా తీవ్ర అన్యాయం: మిథున్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు ఏడాదిగా తీవ్ర అన్యాయం జరుగుతోందని.. మామిడి, పాలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత 20 ఏళ్లలో ఎన్నడు లేని విధంగా మామిడి రైతులు కిలో రూ.3 రూపాయలకు అమ్మాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అమూల్ పాల డైరీ దెబ్బతీసి లీటర్ పాలకు 4-5 రూపాయలకు తక్కువగా కొనుగోలు చేస్తున్నారు. వైఎస్ జగన్ రైతుల పక్షాన పోరాటం చేస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విమర్శలు చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజలు పక్షాన పోరాటం కొనసాగిస్తాం" అని మిథున్‌రెడ్డి చెప్పారు.

# కోహినూరు వజ్రం కాకతీయులదే!

ఓరుగల్లు నుంచి బ్రిటన్‌కు పయనం
గణపతిదేవ చక్రవర్తి మొదటి యజమాని
కాకతీయుల వారసత్వ సంపద క్వీన్ విక్టోరియా చేతికి
నాదిర్‌షా పెట్టిన పేరే కోహినూర్ (కాంతి పర్వతం)
వజ్రానికి పుట్టిల్లు కృష్ణానది తీరం కొల్లూరు

ఖిలా వరంగల్: కాకతీయుల పాలన స్వర్ణయుగం అంటారు. ఓరుగల్లును రాజధానిగా చేసుకుని గణపతిదేవ చక్రవర్తి 1199 నుంచి 1262 వరకు సుదీర్ఘకాలం పరిపాలించాడు. కళింగ, వేంగి రాజవంశమైన తూర్పు గంగాల నుంచి 13వ శతాబ్దంలో కోహినూరు వజ్రం కాకతీయుల చెంతకు చేరింది. వారికి అత్యంత విలువైన ఆస్తులలో ఒకటిగా నిలిచింది. రాణిరుద్రమదేవి తన తండ్రి నుంచి కోహినూరును వారసత్వంగా పొందింది. ఆమె దానిని తొలుత భద్రకాళి దేవికి అలంకరణ కోసం అంకితం చేయగా.. ఆ తర్వాత కాకతీయులు ఆ వజ్రాన్ని రాజధాని పరిపాలనా భవనంలో ఉంచి తమ శక్తి ప్రతిష్టకు ప్రతీకగా ఉపయోగించారు. కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడు క్రీస్తుశకం 1310లో ఢిల్లీ సుల్తాన్ పంపిన మాలిక్‌కాపుర్‌తో సంధి చేసుకుని అపారమైన సంపదతోపాటు కోహినూరు వజ్రాన్ని సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, ప్రస్తుతం పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం కొల్లూరు గనులలో ఓ వితంతువుకు ఆ వజ్రం దొరికిందని, గ్రామ పెద్ద ద్వారా గణపతిదేవ చక్రవర్తి కోహినూరు వజ్రాన్ని బహుమతిగా అందుకొని మొదటి యజమాని అయ్యారని ఓ కథనం. అతడు కాకతీయుల ఆరాధ్య దైవమైన శ్రీభద్రకాళి, తర్వాత కాకతీదేవి విగ్రహానికి నుదుటన అలంకరించి ఆర్యాధన చేశారని చరిత్ర చెబుతోంది.

### విలువైన వజ్రం..

ప్రపంచంలోనే విలువైన వజ్రాల్లో కోహినూరు ఒకటి. కోహినూరు వజ్రం కోసం చరిత్రలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కోహినూరు వజ్రం చరిత్ర చుట్టూ కూడా ఎన్నో వివాదాలు ఉన్నాయి. అయితే, భారత్‌లోని తెలుగు నేలపై దొరికిన ఈ వజ్రం ఎన్నో రాజవంశాల చేతులు మారింది. చివరకు భారత్ నుంచి బ్రిటన్ చేరుకుంది. అక్కడి రాజకుటుంబానికి వారసత్వ సంపదగా మారింది. కోహినూరు వజ్రాన్ని తిరిగి భారత్‌కు అప్పగించాలని భారత ప్రభుత్వం గట్టిగా డిమాండ్ చేసింది. అలాంటి కోహినూరు వజ్రం తెలుగు నేలపై ఎక్కడ దొరికింది, ఇది బ్రిటన్ ఎలా చేరింది వంటి వివరాలను ఒకసారి తెలుసుకుందాం..!

### తెలుగు నేలపై ..

వివాదాస్పద చరిత్ర కలిగిన కోహినూరు వజ్రం మూలాలు మిస్టరీగానే ఉన్నాయి. కోహినూరు వజ్రం సృష్టి.. దాని ప్రారంభ చరిత్ర చుట్టూ అనేక కథనాలు ఉన్నాయి. కోహినూరు అనేది పర్షియన్ పదం.. భాషా పరంగా కోహ్-ఇ-నూర్ అని రాయబడింది. దాని అర్థం కాంతి పర్వతం. కాకతీయ చక్రవర్తి గణపతిదేవుడికి ఆంధ్రప్రదేశ్‌లోని నేటి గుంటూరు జిల్లా కొల్లూరు గనిలో లభించిన కోహినూర్ వజ్రం బహుమతిగా లభించింది.

### కాకతీయుల నుంచి ఖిల్జీ చేతికి..

చాలా మంది చరిత్రకారుల ప్రకారం కోహినూర్ వజ్రం కాకతీయ రాజవంశం పాలనలో కాకతీయుల ఆరాధ్యదైవమైన కాకతీమాత దేవతకు కన్నుగా ప్రతిష్టించబడింది. 14వ శతాబ్దం ప్రారంభంలో టర్కిక్ ఖిల్జీ రాజవంశం సైన్యం దోపిడీ కోసం దక్షిణ భారతదేశ రాజ్యాలపై దాడి చేయడం ప్రారంభించింది. 1310లో అల్లావుద్దీన్ ఖిల్జీ తన జనరల్ మాలిక్ కాపుర్ వరంగల్‌పై దాడి చేయగా.. ప్రతాపరుద్రుడు అపార సంపదతోపాటు కోహినూరు వజ్రాన్ని అప్పగించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు.



### దీనికి మరో కథనం ..

ప్రతాపరుద్రుడి పాలనలో కోహినూరు వజ్రం గోల్కొండ కోటలో ఉండేది. అయితే కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడు క్రీస్తుశకం 1310లో ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ పంపిన మాలిక్ కాపుర్‌తో సంధి చేసుకుని అపారమైన సంపదతోపాటు కోహినూర్ వజ్రాన్ని వారికి సమర్పించారు. అయితే ఆతర్వాత కోహినూరు వజ్రం .. ఒక రాజవంశం నుంచి మరొక రాజవంశానికి చేరి చివరకు మొఘల్‌లకు చేరింది. అక్కడ నుంచి వజ్రం ఎలా చేతులు మారిందనేది చాలా స్పష్టంగా ఉంది. అలా ఢిల్లీ చేరిన వజ్రం పలు రాజవంశాల చేతులు మారుతూ ఇబ్రహీం లోడి చేతికి చేరింది. మొదటి పానిపట్టు యుద్ధంలో మొఘల్ రాజవంశ స్థాపకుడైన బాబర్ చేతిలో ఇబ్రహీంలోడి ఓటమి పాలై మరణించిన తర్వాత మొదటి మొఘల్ పాలకుడు బాబర్ కోహినూరును స్వాదీనం చేసుకున్నాడు. కోహినూరు వజ్రం సింహాసనం పైభాగంలో మెరిసే రత్నపు నెమలి తలపై ఉంచారు.

### మొఘల్ నుంచి పర్షియన్ చేతికి..

1739లో పర్షియన్ పాలకుడు నాదిర్‌షా మొఘల్ సామ్రాజ్యంపై దండెత్తి ..వారిని ఓడించాడు. అప్పుడు ఢిల్లీని దోచుకున్నాడు. ఢిల్లీ సుల్తానులు, మొఘల్ చక్రవర్తులు శతాబ్దాలుగా పోగు చేసిన అపారమైన సంపదను తన వశం చేసుకున్నాడు. తనతో కోహినూరు వజ్రాన్ని కూడా తీసుకువెళ్లాడు. నాదిర్‌షా ఆవజ్రాన్ని చూడగానే .. కోహ్-ఇ-నూర్ అని నామకరణం చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రానికి కోహినూరు అనే పేరు వచ్చింది.

### అఫ్గాన్ నుంచి సిక్కుపాలకులు..

నాదిర్‌షా నుంచి కోహినూరు వజ్రం అహ్మద్ ఖాన్ అబ్దాలీతో ప్రస్తుత అఫ్గానిస్తాన్ (1747-1856)లోని దుర్రానీ రాజు చేతికి చేరుకుంది. అతను షా యొక్క కమాండర్. అనంతరం పర్షియన్లతో విడిపోయాడు. తన అదీనంలో ఉన్న కోహినూర్‌తో అతను 1747తో అఫ్గాన్‌ప్రజలందరికీ పాలకుడిగా పట్టాభిషిక్తుడయ్యాడు. అహ్మద్ షా అబ్దాలీ పేరును స్వీకరించాడు. అతను 1747లో మొదటి ఆధునిక అఫ్గన్ రాజ్యాన్ని స్థాపించాడు. వజ్రం దాదాపు ఏడు దశాబ్దాల పాటు అక్కడే ఉంది. 1813లో అబ్దాలీ బహిష్కరించబడిన వారసుడు షా షుజా.. ఆశ్రయం కోసం కోహినూరును సిక్కు పాలకుడు మహారాజా రంజిత్‌సింగ్‌కు అప్పగించారు. దీంతో కోహినూరు వజ్రం భారత దేశానికి తిరిగి వచ్చింది. ఈ సమయంలోనే కోహినూరు వజ్రం అంచనా విలువ బ్రిటిష్ వారిని ఆకర్షించింది. 1849లో రెండో ఆంగ్లో సిక్కు యుద్ధంలో సిక్కు ఓటమి తర్వాత రంజిత్‌సింగ్ వారసుడు దులీప్ సింగ్ యుద్ధ ఒప్పందంలో భాగంగా కోహినూరును బ్రిటిష్ వారికి అప్పగించారు.

### 1851లో లండన్‌కు..

కోహినూర్ సిక్కుల చేతి నుంచి బ్రిటిష్ చేతిలోకి వెళ్లింది. 1851లో కోహినూరు లండన్‌లోని గ్రేట్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఆ ప్రదర్శన తర్వాత దాని రూపాన్ని మెరుగుపరచడానికి రాయిని కత్తిరించి పాలిష్ చేశారు. కోహినూరును కత్తిరించి పాలిష్ చేసిన తర్వాత అది కిరీట ఆభరణాల్లో భాగమైంది. క్వీన్ విక్టోరియా దీనిని గౌన్‌కు కుడివైపున బ్రోచ్‌గా (వజ్రం) ధరించారు. ఆతర్వాత సంవత్సరంలో కోహినూరు వజ్రం.. రాజకుటుంబీకుల కిరీటాల్లో కూడా కనిపించింది. ఈ వజ్రాన్ని రాజకుటుంబం తమ ఇంటి పెద్ద కోడలికి వారసత్వంగా అందజేశారు. ప్రపంచంలో అత్యంత విలువైన కోహినూరు వజ్రాన్ని తిరిగి ఇవ్వాల్సిందిగా బ్రిటన్‌ను భారత ప్రభుత్వం చాలాసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం కనిపించలేదని చరిత్ర చెబుతోంది.

# విధ్వంసకర క్లస్టర్ బాంబు



యుద్ధం మొదలైనప్పటి నుంచి తమపై క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి విధ్వంసం సృష్టించిన ఇరాన్ ఇప్పుడు ఏకంగా క్లస్టర్ బాంబులను ప్రయోగిస్తూ దారుణాలకు ఒడిగడుతోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఎన్నో దేశాలు నిషేధం విధించిన క్లస్టర్ బాంబులను ఇరాన్ ఉద్దేశపూర్వకంగా భారీ పౌరనష్టం జరగాలని తమపై ప్రయోగిస్తోందని ఇజ్రాయెల్ శుక్రవారం ప్రకటించింది. గత వారం రోజులుగా కొనసాగుతున్న సమరంలో ఇరాన్ క్లస్టర్ బాంబులను వినియోగించడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. దీంతో డజన్లకొద్దీ దేశాల నుంచి నిషేధాన్ని ఎదు ర్కొంటున్న క్లస్టర్ బాంబులపై చర్చ మొదలైంది.

### ప్రత్యేకతలేంటి?

ఏదైనా బాంబును జారవిడిస్తే అది ఒకేసారి పూర్తిగా పేలిపోతుంది. మొత్తం మందుగుండు అయిపోతుంది. కానీ క్లస్టర్ బాంబు అలా కాదు. అందులో గోళాకృతిలో చిన్న చిన్న బాంబులుంటాయి. వాటిని మోస్తున్న కస్టర్ బాంబు వార్‌హెడ్‌ను ప్రయో గించాక లక్ష్యాన్ని ఢీకొట్టడానికి కొంతదూరంలో అంటే గాల్లోనే అది పేలిపోతుంది. దాంతో అందులోని గోళాకార చిన్నపాటి బాంబులన్నీ చెల్లాచెదురు గా నలుదిక్కులా పడి పేలిపోతాయి. దీంతో వినాశనం విస్తృతస్థాయిలో ఉంటుంది. జన సమూహంపై ఈ బాంబు పడితే ఈ చిన్న బాంబులు సృష్టించే విధ్వంసం అంతాఇంతా కాదు. ఇష్టమొచ్చినట్లు అన్ని వైపులకు దూసుకెళ్లడంతో నలుచెరుగులా ఉన్న వారంతా తీవ్రస్థాయిలో లేదా మధ్యస్థాయిలో గాయపడటం ఖాయం. ఇంతటి ప్రమాదకర బాంబు కావడంతోనే చాలా దేశాలు ఈ క్లస్టర్ బాంబు వినియోగానికి దూరంగా ఉండిపోయాయి. ఇంట్లో కొంత ఎత్తు నుంచి ఒక గాజుముక్కను నేలపై పడేస్తే అది ముక్కలుచెక్కలై ఎలాగైతే గది మొత్తం పరుచుకుంటుందో ఈ క్లస్టర్ బాంబులోని పేలని ముక్కలు పరిసరాల్లోకి దూసు కెళ్లి దారుణ నష్టానికి కారణమవుతాయి. శుక్రవారం ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రయోగించిన ఒక క్లస్టర్ బాంబు ఆకాశంలో ఏడు కిలోమీటర్ల ఎత్తులో పేలిపోయి పెద్దసంఖ్యలో చిన్నబాంబులుగా మారి 8 కిలో మీటర్ల పరిధిలో వేర్వేరుచోట్ల బద్ధలయ్యాయి. బా లిస్టిక్ క్షిపణితో పోలిస్తే ఈ బాంబు తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఇజ్రాయెల్ సైనికాధికారిది టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్' వార్తాసంస్థతో చెప్పారు.

### పొంచి ఉన్న మరో ప్రమాదం

క్లస్టర్ బాంబు పేలాక అంతటా పడిపోయే చిన్న బాంబులు అన్నీ అదే సమయంలో పేలకపోవచ్చు. పేలని ఆ కొన్నింటిని నిర్వీర్యమైనట్లు భావించకూడదు. అవి కొంతకాలం తర్వాత పేలుతాయి. అంటే యుద్ధక్షేత్రంలో ఈ క్లస్టర్ బాంబును ప్రయోగిస్తే ఆ తర్వాతకూడా అక్కడికి జవాన్లు వెళ్లాలంటే జంకాల్సిందే. ఎక్కడ పడిన బాంబు ఎప్పుడు పేలుతుందో ఎవరూ ఊహించలేరు. 2008లో వందకుపైగా దేశాలు ఐక్యరాజ్యసమితి సారథ్యంలో ఈ బాంబు వినియోగంపై నిషేధాన్ని అమల్లోకి తెచ్చాయి. 111 దేశాలు, 12 ఇతర సంస్థలు ఈ ఒప్పందంపై సంతకాలుచేశాయి. క్లస్టర్ బాంబుల ఉత్పత్తి, నిల్వ, రవాణా, వినియోగంపై నిషేధం విధించారు. అయితే ఆనాడు ఇరాన్, ఇజ్రాయెల్, రష్యా, ఉక్రెయిన్, అమెరికా ఈ ఒడంబడికకు కట్టుబడతామని ప్రకటించలేదు. ఈ లెక్కన అమెరికా సైతం ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో దిగితే ఈ బాంబులను ఉపయోగించే వీలుంది. లేదంటే పరోక్షంగా ఇజ్రాయెల్‌కు సరఫరా చేసే అవకాశముంది. చాన్నాళ్ల క్రితం సిరియాను ఏలిన బషర్ అల్ అసద్ ప్రభుత్వం సైతం తాము అంటే గిట్టనివారిపై వీటిని విపరీతంగా వాడిందని ఆరోపణలున్నాయి. అఫ్గాన్‌లో అమెరికా సైతం ఇదే బాటలో పయనించిందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 2006 లెబనాన్ యుద్ధంలో ఇజ్రాయెల్ ఏకంగా 40 లక్షల క్లస్టర్ బాంబులను ప్రయోగించిందని ఐక్యరాజ్యసమితి గతంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 19 ఏళ్ల క్రితం ప్రయోగించిన క్లస్టర్ బాంబుల్లో కొన్ని ఇప్పటికీ పేలుతూ లెబనాన్ పౌరుల ప్రాణాలు హరిస్తున్నాయని స్థానిక మీడియా గతంలో ఆరోపించింది.

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలోనూ...

ఆనాడు ఒప్పందంలో భాగస్వామిగా లేని రష్యా నెలలతరబడి కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంలో దానిపై విచ్చలవిడిగా వాడుతోందని తెలుస్తోంది. దీంతో రష్యాతో పోరాటంచేస్తున్న ఉక్రెయిన్‌కు తమ వద్ద పేరుకుపోయిన లక్షలాది క్లస్టర్ బాంబులను సరఫరాచేయాలని అమెరికా భావిస్తోంది. సమరసమయంలో పేలితే అది యుద్ధనీతిగా భావించవచ్చు. కానీ యుద్ధం ముగిశాక కూడా పేలుతూ ఇవి ఒకరకంగా పౌరహక్కులను కాలరాస్తున్నా యని మానవహక్కులసంఘాలు సైతం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి.

# ఎయిరిండియా రద్దుల పద్దు!




చూడబోతే ఎయిరిండియాకు కష్టాలన్నీ ఒక్కసారే కట్టగట్టుకుని వచ్చినట్టున్నాయి. ఈ నెల 12న గుజరాత్‌లో జరిగిన దురదృష్ట ఘటనలో 272 మంది మరణించిన తర్వాత ఎయిరిండియా విమానాలు ఎక్కాలన్నా, ప్రత్యేకించి ప్రమాదం సంభవించిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ రకం విమానాల్లో ప్రయాణించాలన్నా చాలామంది భయపడుతున్నారు. అందుకు తగినట్టే ఆ సంస్థ అంతర్జాతీయ, దేశీయ మార్గాల్లో వినియోగించే దాదాపు 90 విమాన సర్వీసుల్ని అంచెలంచెలుగా రద్దుచేస్తూ పోతోంది. శుక్రవారం కూడా ఎనిమిది విమానాలు రద్దయ్యాయి. నిర్వహణాపరమైన, సాంకేతికమైన సమస్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ చెబుతోంది. వీటికితోడు పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇరాన్ గగనతలాన్ని మూసివేయటం వంటివి కూడా విమాన సర్వీసుల రద్దుకు దోహదపడ్డాయి. జూలై రెండో వారం వరకూ అంతర్జాతీయ విమాన సర్వీసులు 15 శాతంమేర తగ్గించనున్నామని ఎయిరిండియా ప్రకటించింది. ప్రయాణికులు కూడా ఏమంత భరోసాతో లేరు. అసలు విమానయానమే వద్దనుకున్నవారు కొందరైతే, బోయింగ్ విమానాలు ఎక్కరాదని మరికొందరు నిర్ణయించుకుని ప్రయాణాలు రద్దుచేసుకున్నారు. విమానయాన సంస్థలను నియంత్రించే పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ఎయిరిండియా విమానాల్లో భద్రతకు సంబంధించిన ప్రధాన లోపాలేమీ లేవని, కేవలం నిర్వహణాపరమైన సమస్యలే ఉన్నాయని చెబుతోంది. భిన్న విభాగాల మధ్య సమన్వయం అవసరమవుతుందని సలహా ఇచ్చింది. ఎక్కడ ఏ చిన్న లోపాన్ని గమనించినా దాన్ని నమోదు చేయటం, వెనువెంటనే సరిదిద్దటం వంటివి జరగాలని సూచించింది. ఎయిర్‌లైన్స్ సంస్థలకు రేటింగ్ ఇచ్చే అంతర్జాతీయ స్వతంత్ర ఆన్‌లైన్ సంస్థ పరిశీలనలో ఇండిగో, ఆకాశ సంస్థలు ఏడు అంశాల్లో ఆరు పాయింట్లు సాధించాయి. స్పైస్ జెట్ ఏడుకు ఏడు పాయింట్లు పొందగా, ఎయిరిండియా కేవలం నాలుగు పాయింట్లే సాధించటం గమనించదగ్గ అంశం. ఇక బోయింగ్ డ్రీమ్‌లైనర్ భద్రతా లోపాలపై ఫిర్యాదు చేసిన ఇంజినీర్ జార్జి బార్నెట్ అనుమానాస్పద స్థితిలో నిరుడు మార్చిలో మరణించిన ఉదంతం కలవరపరుస్తుంది. ఆ సంస్థ క్వాలిటీ కంట్రోల్‌లో 32 ఏళ్లు పనిచేసిన బార్నెట్ రెండ్రోజులు విచారణకు హాజరై మూడో రోజు ఎందుకు తుపాకీతో కాల్చుకుంటాడన్నది ప్రశ్నార్థకమైంది. టాటా ఎయిర్‌లైన్స్‌గా ఉన్న సంస్థను 1953లో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయం చేసి, ఎయిరిండియాగా నామకరణం చేశారు. దేశీయ విమాన సర్వీసుల కోసం ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఆవిర్భవించింది. ఈ రెండూ పబ్లిక్ రంగ సంస్థలు కావటంతో పౌర విమానయాన రంగంలో అవి దిగ్గజ సంస్థలుగా వెలిగాయి. కానీ దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలై విమానయానంలో ప్రైవేటు సంస్థలు ప్రవేశించటం, తక్కువ ధరకే ప్రయాణికులను చేరవేసే సంప్రదాయాన్ని ప్రారంభించటంతో అంతక్రితమే నష్టాలతో ఉన్న ఆ సంస్థ మరింతగా కుంగిపోవటం మొదలైంది. అసలు విమానయాన రంగంలో ప్రైవేటును అనుమతించినప్పుడే ఎయిరిండియా నిర్వహణను పూర్తిగా నిపుణులకు వదిలేయాల్సింది. కానీ పగ్గాలు ప్రభుత్వం దగ్గరే ఉండటం, దానికి లోబడి సంస్థ పనిచేయాల్సి రావటంతో ఎన్నో సమస్యలు చుట్టుముట్టాయి. టాటా సన్స్ 2022లో ఎయిరిండియాను తీసుకున్నప్పుడు విమానయాన రంగాన్నే సంపూర్ణంగా మారుస్తామని ప్రకటించింది. దశాబ్దాల అసమర్థ ఉద్యోగస్వామ్యాన్ని తొలగించి, గర్వించదగిన గొప్ప సంస్థగా తీర్చిదిద్దుతామని తెలిపింది. మూడేళ్లు గడిచాయి. కానీ చెప్పుకోదగ్గ మార్పుల జాడలేదు. అలాగని ఎయిరిండియా ఏమీ చేయలేదని కాదు. సిబ్బందికి పునఃశిక్షణనిచ్చింది. వారి యూనిఫాంని మార్చింది. యాప్‌ను సరికొత్తగా తీసుకొచ్చింది. అయితే, ప్రాణం మీదికొచ్చే ప్రమాదాలు జరగలేదన్న మాటేగానీ లోపాల పరంపర గురించిన ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఇందులో పారిశుద్ధ్యం మొదలుకొని విరిగిపోయిన సీట్లు, నాసిరకం ఉపకరణాలు వగైరాలున్నాయి. అయినా పెద్దగా ఫలితం లేదు. ఇక అస్వస్థతగా ఉండి సెలవు పెట్టినవారిని సైతం ఒత్తిడి తెచ్చి విధినిర్వహణకు పిలిచిన సందర్భాలున్నాయని పైలెట్ల ఫిర్యాదు. ఇవన్నీ విడివిడి ఘటనలుగా కొట్టిపారేయటం కాక వాటివెనక అల్లుకునివున్న నిర్లక్ష్యాన్నీ, అలసత్వాన్నీ సకాలంలో గమనించుకుంటే పరిస్థితి మెరుగుపడేది. నిరుడు ఢిల్లీ-శాన్‌ఫ్రాన్సిస్కో సర్వీస్ విమానం ఇంజన్ వైఫల్యం కారణంగా రష్యాలో రోజుల తరబడి నిలిచిపోయింది. మరుగుదొడ్లు పనిచేయక చికాగోకు బయల్దేరిన విమానం కాసేపటికే వెనుదిరిగింది. టాటా బ్రాండ్‌కు మార్కెట్‌లో మంచి పేరుంది. వాటి ఉత్పత్తులపై వినియోగదారుల్లో విశ్వాసం ఉంది. ఎయిరిండియా దాన్ని అందుకోలేకపోయింది. నిరుడు మే నెలలో ముంబై-లండన్ సర్వీసు బోయింగ్ 787 విమానంలో తలుపు సరిగా పనిచేయటం లేదంటూ ఫిర్యాదు చేశాక, దాన్ని వెనక్కు తీసుకోవాలని తమపై తీవ్రంగా ఒత్తిడి తెచ్చారని, నిరాకరించినందుకు షోకాజ్ నోటీసులు జారీచేసి, 48 గంటలు దాటకుండా ఉద్యోగం నుంచి తొలగించారని సీనియర్ ఫ్లయిట్ అటెండెంట్లు ఇద్దరు ఈ మధ్యే ప్రధాని నరేంద్ర మోదీకి ఫిర్యాదు చేయటం గమనించదగ్గది. ప్రవర్తన సరిగా లేకపోవటం, విధి నిర్వహణ సక్రమంగా చేయక పోవటం వంటి కారణాలతోనే వారిని తొలగించామని సంస్థ సంజాయిషీ ఇస్తోంది. అంతా సవ్యంగా గడిచినంతకాలం నిర్వాహకులు తమను తాము అభినందించుకుంటూ కాలం గడుపుతారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేసే నియంత్రణ వ్యవస్థ ఉంటే ఇలాంటివి చోటుచేసుకోవు. ఈ విషాద ఘటన నుంచి అయినా గుణపాఠం నేర్చుకోవాలి. అత్యంత జాగరూకతతో మెలగాలి.